# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

సంపుటి : 50 సంచిక : 07 వెల : రూ. 18/- పుటలు : 36

శ్రీ పరాభవ నామ సంవత్సరం, నిజ జ్యేష్ఠ-ఆషాఢ మాసములు జూలై : 2026









## టోర్నీ విజేతలకు సన్మానం

కామారెడ్డి :-తాడ్వాయి మండల కేంద్రంలో రెండు రోజులు నిర్వహించిన ఇన్విటేషన్ కబడ్డీ టోర్నీలో కామారెడ్డి సరస్వతీ విద్యామందిర్ బాలుర, బాలికల జట్లు ప్రథమ బహుమతి సాధించాయి. ప్రధానాచార్యులు నాగభూషణం, ఉపాధ్యాయులు క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.






## శ్రీ విద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్:-

స్విస్ యన్.సి.సి. క్యాడెట్‌లు 10 రోజుల రెసిడెన్సియల్ శిక్షణా శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసుకొన్న విద్యార్థులను ఘనంగా స్వాగతించారు మరియు వారికి శిక్షణ ఇచ్చిన యన్.సి.సి. ఫ్యాకల్టీని ఘనంగా సన్మానించారు.

# స్ఫూర్తి

విద్యావిషయక మాస పత్రిక

కలియుగాబ్ది-5128, శాలివాహన శక సం. 1948, శ్రీ పరాభవ నామ సంవత్సరం నిజ జ్యేష్ఠ-ఆషాఢ మాసములు

సంపుటి : 50, సంచిక : 07, జూలై 2026 , పుటలు : 36, వెల : రూ.18/-

సంపాదకులు

**డా॥ అన్నదానం వేం. సుబ్రహ్మణ్యం**

ప్రచురణ కర్త

**పసర్తి మల్లయ్య**

**సంపాదకమండలి**

రావుల సూర్యనారాయణ

రమా విశ్వనాథన్

గోపగోని సప్తగిరి

అన్నావఝ్జుల శ్రీనాథ్

పతకమూరి శ్రీనివాసరావు

శ్రీమతి అనఘా వెంకటలక్ష్మి

**ముద్రణ**

సాయి లిఖిత ప్రింటర్స్, ఖైరతాబాద్,

హైదరాబాద్-500004

**డి.టి.పి.**

**స్ఫూర్తి గ్రాఫిక్స్**

శ్రీ సరస్వతీ విద్యాపీఠము,

ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004

**స్ఫూర్తి చందా వివరములు**

**స్ఫూర్తి వార్షిక చందా రూ॥ 220-00 లు**

యం.ఓ./ డి.డి. ద్వారా

శ్రీ సరస్వతీ విద్యాపీఠము పేరున

క్రింది చిరునామాకు పంపగలరు.

**శ్రీ సరస్వతీ విద్యాపీఠము**

ఇ.నెం. 6-3-597/ఎ/7,

వేంకటరమణ కాలనీ,

ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.

ఫోన్ : 040-23316160, 23316084

**e - mail :sphoortissvp@gmail.com**

## అమృతవాణి

శ్లో॥ విత్తే త్యాగ: క్షమాశక్తౌ, దు:ఖే దైన్య విహీనతా ।

నిర్దంభతా సదాచారే స్వభావోయం మహాత్మనా ॥

**భావము :** ధనముంటే దానం చేయడం, శక్తి ఉంటే క్షమించడం, దు:ఖంలో దయనీయంగా లేకుండటం, సదాచారమును, కపటం లేకుండా, తప్పులు లేకుండా ఆచరించడం మహాత్ముల స్వభావము.

## ఈ సంచికలో . . .

సంపాదకీయము ... 04

బోనాల పండుగ-శాక్తేయం ... 05

గాయత్రి మంత్రం శాస్త్రీయ నిరూపణ ... 07

గురు పౌర్ణిమ ... 11

కలాల్లో కర్షకుని కన్నీళ్ళు ... 13

సాంస్కృతిక పరమైన స్వరాజ్య సాధకుడు తిలక్ ... 15

చిత్రమాలిక ... 17

శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు ... 21

లోకజ్ఞానం - 212 ... 22

మీపిల్లలకు "పౌరవిధులు"-నేర్పుతున్నారా! ... 23

పిల్లలకు ఎలా నేర్పించాలి? ... 25

జీవితానికి మార్గదర్శి 'పంచ పరివర్తన్' ... 27

ఆచార్య చాణక్య ఆస్తేయం ... 28

సి.బి.ఎస్.ఈ. ఆచార్య ప్రశిక్షణ వర్గ ... 29

వార్తలు ... 33

Printed & Published by **Pasarti Mallaiah** on behalf of Sri Saraswathi Vidya Peetham (Owner) and Printed at **Sai Likhita Printers**, # 6-2-959, D.B.Hindi Prachar Sabha Complex, Khairatabad, Hyd - 500004 and Published at Sri Saraswathi VidhyaPeetham, # 6-3-597/A/7, Venkataramana Colony, Khairatabad, Hyd - 500004 (Publication Place) Editor : **Dr. Annadanam Venkata Subrahmanyam.**

# విశ్వమంతా విస్తరిస్తున్న ఆర్.ఎస్.ఎస్.

ప్రస్తుతం దేశంలో ఆర్.యస్.యస్. జన్మ శతాబ్ది కార్యక్రమాలు విశేషంగా జరుగుతున్నాయి. ఆర్.యస్.యస్. ప్రారంభించిన తరువాత ఎన్నో అవరోధాలను, నిషేధాలను ఎదుర్కొని తట్టుకొని నిలబడింది. బురదలో పుట్టినా బురద అంటుకోకుండా స్వచ్ఛంగా వికసించిన కమలంలాగానే ఆర్.యస్.యస్. కూడ ఆరోపణలను, అడ్డంకులను ఎదుర్కొన్నప్పటికీ అవేవీ తనకు ఆపాదింపబడకుండానే స్వచ్ఛంగా సర్వవ్యాప్తి మరియు సర్వ స్పర్శత మవుతూ వస్తోంది. దేశ సరిహద్దులను దాటి విదేశాలలో కూడ ఆర్.యస్.యస్. భావజాలంతో ప్రవాస భారతీయులు ఆయా దేశాల పట్ల భక్తి కలిగి ఉండి భారతీయ ధర్మ సంస్కృతులను రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. తమ నాగరికతా మూలాలను రక్షించుకుంటున్నారు. అయినా పాశ్చాత్య జగత్తులో భారత సాంస్కృతిక మూలాలను అర్థం చేసుకోవడంలో ఇంకా భ్రమలు, అపోహలు, సందేహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందుకు ప్రధానంగా వామపక్ష ప్రభావిత మీడియా మరియు మేధావీ వర్గము బాగా దోహదపడింది. ఫలితంగా ఆర్.యస్.యస్. పై సకారాత్మక దృక్పథాన్ని పెంచుతూ వస్తోంది. విదేశీయులలో ఈ అనుమానాలను తొలగించాలని ఆర్.యస్.యస్. నాయకత్వం భావించడంలో తప్పులేదు. అందుకే ఆర్.యస్.యస్. ప్రత్యక్ష కార్యాచరణకు సన్నద్ధమైంది.

వాషింగ్టన్‌లో Hudnrs Institute లో ఏర్పాటు చేసిన చర్చా వేదికలో ఆర్.యస్.యస్. సర్ కార్యవాహ శ్రీ దత్తాత్రేయ హొసబళే పాల్గొన్నారు. సంఘం నిర్వహించే సేవా కార్యక్రమాలను, రోజూ జరిగే శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో సంఘ పాత్రను గురించి వివరణాత్మకంగా చెప్పారు. అంతే గాక పాశ్చాత్య దేశాలు తమ రాజకీయ ప్రమాణాల ఆధారంగా భారత్‌ను చూస్తూండడం వలనే అపోహలు పెరుగుతున్నాయనే అభిప్రాయం చర్చలో వెల్లడైంది. అలాగే స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీలో జరిగిన THRIVE 2026 చర్చలో దత్తాత్రేయ హొసబలే పాల్గొన్నారు. సైన్సు, ఆధ్యాత్మికతలు పరస్పర విరుద్ధాలు కావని, ఆ రెండింటి సమన్వయం ద్వారానే సమగ్ర మానవ అభివృద్ధి సాధ్యమని భారతీయ తత్త్వం చెప్తోందని హొసబళే జీ స్పష్టం చేశారు.

ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సంక్షోభాలకు పరిష్కారం వివిధ దేశాల సంస్కృతుల పట్ల పరస్పర గౌరవం అవగాహన అత్యంతావశ్యకమని స్పష్టమైంది. భారతీయ ప్రాచీన నాగరికతా విలువలు నేటి ప్రపంచంలోని ఆధునిక సామర్థ్యాలతో ప్రపంచానికే ఒక సమతుల్య దిశను చూపగలుగుతుందనడంలో సందేహమేమాత్రం లేదని భావించవచ్చు. నేడు ఆర్.యస్.యస్. సమస్త మానవాళి ఆమోదాన్ని పొందే దిశలో పయనిస్తుండడం ఆనందించదగిన విషయం. అభినందించవలసిన అంశం కూడ.

★

ముఖ చిత్రకథనం

# బోనాల పండుగ-శాక్తేయం




✍ ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి

**ఈ** భవనం నిర్మించింది ఆదిశక్తి మోసింది ఆదిశక్తి; నడిపిస్తుంది ఆదిశక్తి; అంతాశాక్తేయం. భువనానికి సంబంధించిన పండుగ బోనం పండగ అయింది. (భువనం – భోజనం – బోనం). ఈ బోనాన్ని మోస్తున్నది ఆదిశక్తి రూపమైన స్త్రీమూర్తి. ఒక స్త్రీ కాదు పండుగ జరుపుకొనే ప్రాంతంలోని అందరు స్త్రీలు. సామాజిక పరిణామ చరిత్రను అధ్యయనం చేసినవారు ప్రారంభంలో **ఆత్మారాధనం, భూతారాధనం, జంత్వారాధనం, ప్రాజ్మానవ దేవతారాధనం, మాత్రారాధనం, (MOTHER GODESSES WORSHIP) దైవారాధనం** ... ఉన్నాయన్నారు. ఇందులోని మాత్రారాధనం లోని ఒక భాగమే బోనాల పండుగ. విశ్వమాతను మాతృమూర్తులు మోనస్తూ ఆరాధిస్తున్నారన్న మాట.

అయితే ఈ పండుగ జానపదులైంది. గ్రామ దేవతల పండుగలో భాగమైంది. పోచమ్మ, ఎల్లమ్మ, మైసమ్మ, మా రెమ్మ, పెద్దమ్మ, ఈదెమ్మ, మాంకాలమ్మ, ముత్యాలమ్మ, ఉప్పలమ్మ, పోలేరమ్మ, అంకాలమ్మ... వంటి పండుగల్లో అంతర్భాగంగానే అధ్యయనం జరిగింది.

ఎక్కడ బోనాలు తీస్తే అక్కడి పేర్లే అంటే స్థానిక నామాలే స్థిరపడ్డాయి. ఉజ్జయిని మహంకాళి బోనాలు, లష్కర్ బోనాలు, గోల్కొండ బోనాలు, లాల్ దర్వాజ బోనాలు. ఇలా ప్రాంతీయత–స్థానికత అనే ఆత్మీయ భావన యేర్పడి ప్రజలు పండుగను సొంతం చేసుకొన్నారు.

ఆషాఢ మాసంలో మొదటి ఆదివారం నాడు గోల్కొండ బోనాలు ప్రారంభమవుతాయి. ఒక్కోసారి గురువారం కూడా ప్రారంభించిన కాలమున్నది. వివిధ ప్రాంతాలలో అంటే అనేక స్థలాలలో, గ్రామాలలో బోనాలు జరుగుతాయి. భాగ్యనగరంలో అయితే లాల్ దర్వాజ భోనాలతో ముగింపు పలుకుతారు. అధికూడా ఆదివారమో – గురు వారమో అయి ఉంటుంది.



ఆషాఢంలో – శ్రావణంలోన ఆడ పడచులు పుట్టింటికి వస్తారు, శక్తి (మాతృ) దేవతలకు ఒడిబియ్యం పోస్తారు – కానుకలిస్తారు. బోనాలు (భోజనాలు– ఆహారం) నైవేద్యంగా సమర్పిస్తారు. బోనం అంటే బోజనం కుండ. కుండ (కుంభం) తెలుగు ప్రజల పవిత్ర చిహ్నం. ఇది ఒకప్పటి రాజ

చిహ్నం. ఈ బోనం కుండ విశ్వానికి (భువనానికి) ప్రతీక. కుండకు రంధ్రాలు చేస్తారు. లోన దీపం పెడతారు. పైనకూడా దీపముంచుతారు. ఈ దీపం ఆత్మజ్యోతికి సంకేతం.

ఈ బోనంకుండ శరీరానికి కూడా ప్రతీక. శరీరం లోని ఆత్మయే ఆదీపం. ఊరేగింపు జీవన యాత్ర. ఈ పండగ సామూహికంగా నిర్వహిస్తారు. ఇంటి నుండి గుడి వైపుగా బోనాలు వస్తాయి, ఇట్లా గుళ్లు అలంకరిస్తారు, పటాలు వేస్తారు .. పసుపు నీళ్ల చల్లుతారు. అలుకడం, సాన్పిచల్లడం, తోరణాలు కట్టడం వివిధ ఆలంకరణలు చేయ డంతో ప్రకృతి మాత పులకరించిందా అనిపిస్తుంది.

పూలు, పసుపు, కుంకుమలు, గంధాలు, పసుపు గంధాల పూతలతో, పట్టు చీరలతో వివిధ అలంకరణలతో మాతృమూర్తులు దివ్యంగా కనిపిస్తారు; దివ్వమాతలు దర్శనమిస్తారు.

బోనం కుండ అలంకరణ చేస్తారు, వేపాకులు, సున్నం పట్టెలు, పసుపు, కుంకుమ బొట్లు, వండిన అన్నం, పాలు, పెరుగు, బెల్లం, రకరకాల వంటకాలు, కంచుడుపై గండ దీపం ... ఇలా బోనం కుండను (భువనకుంభాన్ని ) అలంకరిస్తారు.

డప్పులు, కొమ్ములు తదితర వాద్యాలతో ఆట పాటలు నడుస్తాయి. వెడుగు రక్షల తమ్ముడు పోతరాజు కొరడాతో ప్రత్యక్షమై తానే వారి రక్షకుడని (మత్రుమూర్తులు) ఆడతాడు – పాడుతాడు – హుంకరిస్తాడు; ఆర్భాటం చేస్తాడు.

ఇక శివ సత్తులు (పూనకాలొచ్చినవారు) వస్తాయి. పచ్చికుండపై నిలబడతారు. ఒక శివసత్తి రంగమెక్కి భవిష్యవాణి పలుకుతుంది. రాజులు, (పాలకులు) ప్రజలు, వాతావరణం (ప్రకృతి) పంటలు, శాంతి, అశాంతి అన్నీ చెబుతుంది. అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తుంది.

గొర్రె, పొట్టేళ్లనూ, మేక పోతులనూ గావు పట్టే సంప్రదాయం ఉంది. అయితే ఈ మధ్య ఇది సరియైనది కాదని వాటిని పూజించి వదలి వేస్తున్నారు. (కొన్ని చోట్ల) రంగు రంగుల తొట్టెళ్లను కడతారు. ఆ తొట్టెళ్ళను కొందరు ఆలయ ప్రాంగణంలోనే అలంకరిస్తారు.

ఈ పండుగకు కొన్ని నమ్మకాలున్నాయి. ఈ బోనాలు తీయడం వల్ల మశూచి, కలరా నిరోధింపబడతాయి. పసుపు నీళ్ళు, కుంకుమ, వేపాకు, వేపనీళ్ళు, మామిడాకులు ఆరోగ్యాన్ని పెంచుతాయి.

**గోల్కొండ కోట యెల్లమ్మ (జగదంబ)**
**ఉజ్జయిని మహంకాళి**
**బల్కంపేట రేణుకా ఎల్లమ్మ**
**చార్మినార్ భాగ్యలక్ష్మి**
**లాల్ దర్వాజ మహంకాళి**

తదితర బోనాల ఊరేగింపులో వేలాదిమంది పాల్గొంటారు. పురాణగాధలు, దేవీపురాణం, మాత పురాణాల్లో బోనం పండుగ ఛాయలు కనిపిస్తాయి. కాకతీయుల కాలంనుండి స్థానిక ఐతిహ్యాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ (గుల్బర్గా, బీడు, బీదర్లలో నూ) బహమనీలు, కుతుబ్షాలు, నిజాంల కాలంలో ఆలయాలపై విపరీథంగా దాడులు జరిగాయి. అప్పుడు బోనాల పండుగ శక్తి రూపం ధరించింది.

**కొంతమంది చారిత్రకుల ప్రకారంగా ఇది శాక్తేయం లో అంతర్భాగం. ఆదిశంకరులు**

(తరువాయి భాగం 14వ పుటలో...)

విజ్ఞానం

# గాయత్రి మంత్రం శాస్త్రీయ నిరూపణ



✍ ఉపద్రష్ట లక్ష్మణసూరి

మంత్రాలు మనిషి ఆయుష్షును పెంచుతాయా?

ఏ మంత్రం చదివితే ఆయుష్షు ఎలా పెరుగుతుందో ఆధునిక సైన్స్ ఎప్పుడైనా పరిశోధించిందా?

జవాబు: 'అవును, కచ్చితంగా పరిశోధించింది!' ఆధునిక సైన్స్ కేవలం మంత్రం మీదే కాకుండా, ఆ మంత్రం పలికేటప్పుడు గొంతులో, నాభిలో పుట్టే పౌన:పున్యం (Frequency) మరియు శ్వాస లయ (Rhythm) మీద దశాబ్దాలుగా ప్రయోగాలు చేసి అద్భుతమైన నిజాలను వెలికితీసింది. ఆయుష్షును పెంచే ప్రధానమైన మూడు నాదాలు / మంత్రాలు వాటిపై జరిగిన అంతర్జాతీయ పరిశోధనలు ఈ వాస్తవాలను నిర్ధారించాయి.

ప్రశ్న 2: గాయత్రీ మంత్రం మెదడు ఆయుష్షును (Cognitive Longevity) ఎలా పెంచుతుంది?

జవాబు: గాయత్రీ మంత్రం ఋగ్వేదంలో (3వ మండలం) ఉన్న అత్యంత శక్తివంతమైన మంత్రం.

సైంటిఫిక్ నిరూపణ: న్యూఢిల్లీలోని ఎయిమ్స్ (AIIMS) మరియు ఐఐటీ (IIT Delhi) శాస్త్రవేత్తలు సంయుక్తంగా మ్యాగ్నెటోఎన్సెఫలోగ్రఫీ (MEG) స్కాన్ల ద్వారా భారీ ప్రయోగాలు చేశారు. ఈ మంత్రంలోని నిర్దిష్టమైన అక్షరాల (తత్ సవితుర్వరేణ్యం..) కలయికను పలికేటప్పుడు మెదడులోని 'ప్రీఫ్రంటల్ కార్టెక్స్' విపరీతంగా ఉత్తేజితం అవుతుందని తేలింది.

ఆయుష్షు పెంపు: ఈ మంత్ర ఉచ్చారణ వల్ల మెదడులో 'గ్రే మ్యాటర్' పెరుగుతోంది. ఇది వ వృద్ధాప్యంలో వచ్చే మతిమరుపు (Dementia, Alzheimerds) రాకుండా అడ్డుకుంటుంది. మెదడు కణాలు త్వరగా క్షీణించకుండా కాపాడటం ద్వారా మనిషి మానసిక ఆయుష్షును ఇది పదిలపరుస్తుంది.

ప్రశ్న 3: గాయత్రీ మంత్రం ఏది? అందులో ఏ అక్షరాలు ఉంటాయి? దాని అర్థం ఏమిటి?

జవాబు: "గాయంతం త్రాయతే ఇతి గాయత్రీ" – అంటే, ఎవరు దీనిని పఠిస్తారో, వారిని అజ్ఞానం, భయం మరియు జీవిత సమస్యల నుండి రక్షించే మంత్రం.

మంత్రం: "ఓం భూర్భువస్వ: తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య ధీమహి ధియో యోన: ప్రచోదయాత్" (– ఋగ్వేదం, 3వ మండలం, 62వ సూక్తం, 10వ మంత్రం).

**ప్రతి పదార్ధ వివరణ:–**

ఓం (Om): ప్రణవ నాదం, పరమాత్మ స్వరూపం.

భూర్ (Bhuh): భూలోకం (అస్తిత్వానికి ఆధారం).

భువ: (Bhuvah): భువర్లోకం (అంతరిక్షం, ప్రాణశక్తి).

స్వ: (Svah): సువర్లోకం (స్వర్గం, ఆనందమయ స్థితి).

తత్ (Tat) : ఆ (నిర్గుణ పరబ్రహ్మను సూచించేది).

సవితుర్ (Savitur): సకల స అష్టికి మూలమైన ఆ ప్రేరణ శక్తికి (ప్రేరకుడు).

వరేణ్యం (Varenyam): కోరుకోదగిన అత్యున్నతమైన, లేదా వరించదగిన ఆరాధించ దగిన.

భర్గ: (Bhargah): పాపాలను, అజ్ఞానాన్ని దహించే దైవిక తేజస్సు.

దేవస్య (Devasya): ప్రకాశించే స్వభావం గల దైవం యొక్క.

ధీమహి (Dhîmahi): మేము ధ్యానిస్తున్నాము.

ధియో (Dhiya): బుద్ధులను.

యో (Yah): ఏ (తేజశ్శక్తి/పరమాత్మ) అయితే.

న: (Nah): మమ్మల్ని / మా యొక్క

ప్రచోదయాత్ (Pracodayât): ప్రేరేపించుగాక (సన్మార్గంలో నడిపించుగాక).

చాలా ప్రార్థనలూ మంత్రాలూ వ్యక్తిగత కోరికల కోసం ఉంటాయి. కానీ గాయత్రి 'న:' (మా యొక్క) అని వేడుకుంటుంది. అంటే, ఇది లోకంలోని సమస్త మానవాళికి కావలసిన 'జ్ఞానం' మరియు 'వివేకం' కోసం చేసే సార్వత్రిక ప్రార్థన.

ప్రశ్న 4: మంత్రాలు పఠిస్తున్నప్పుడు 'వేగస్ నెర్వ్' ఎలా యాక్టివేట్ అవుతుంది?

అప్పుడు విడుదలయ్యే ద్రవం ఏమిటి?

జవాబు: మన శరీరంలోని 10వ క్రానియల్ నెర్వ్ అయిన ఈ 'వేగస్ నెర్వ్' (Vagus Nerve) మెదడు నుండి మొదలై, గొంతు (Vocal cords), గుండె, మరియు జీర్ణవ్యవస్థల గుండా ప్రయాణిస్తుంది.

మంత్రం పఠించేటప్పుడు మనం 'దీర్ఘ శ్వాస' తీసుకుని, శబ్దాన్ని ఉచ్చరిస్తూ 'నెమ్మదిగా గాలి వదులుతాము' (Extended exhalation).

వేగస్ నెర్వ్ గాలి వదిలే సమయంలో మరియు గొంతులో వచ్చే ప్రకంపనల (Vibrations) వల్ల యాక్టివేట్ అవుతుంది.

అప్పుడు విడుదలయ్యే ద్రవం ఎసిటైల్ కొలిన్ (Acetylcholine). (1921లో ఒట్టో లోవి దీనిని కనుగొని దీనికి Vagusstoff అని పేరు పెట్టారు).

ఈ రసాయనం గుండె రక్తనాళాలను విశాలం చేసి, హృదయ స్పందనను నెమ్మదించేలా చేస్తుంది. శరీరంలో ఒత్తిడి ఆగిపోయి, 'రెస్ట్ అండ్ డైజెస్ట్' (Rest and Digest) అనే ప్రశాంతమైన వ్యవస్థ యాక్టివేట్ అవుతుంది.

ప్రశ్న 5: ప్రాచీనులు సూచించినట్లు 108 సార్లు పఠించడానికి ఎంత సమయం పడుతుంది?

జవాబు: ప్రాచీనులు సూచించిన క్రమబద్ధమైన శ్వాస (Resonant breathing) ప్రకారం, ఒక మనిషి నిమిషానికి 5.5 నుండి 6 సార్లు శ్వాస తీసుకోవాలి.

ఒకసారి గాయత్రీ మంత్రం పఠించడానికి (దీర్ఘంగా గాలి పీల్చి, మంత్రం ఉచ్చరిస్తూ గాలి వదలడానికి) సుమారు 10 సెకన్ల సమయం పడుతుంది. అనగా నిమిషానికి సరిగ్గా 6 సార్లు.

108 సార్లు పూర్తి చేయడానికి: 108 / 6 = సరిగ్గా 18 నిమిషాలు పడుతుంది. (సగటున 5.5 శ్వాసల చొప్పున పఠిస్తే సుమారు 20 నిమిషాలు పడుతుంది).

ప్రశ్న 6: మహామృత్యుంజయ మంత్రం కణాల మరమ్మత్తు (Cellular Repair) ఎలా చేస్తుంది?

జవాబు: "త్రయంబకం యజామహే.." అంటూ సాగే ఈ మంత్రం ఋగ్వేదంలో (7వ మండలం) ఉంది. ఇది ప్రాణరక్షణకు ప్రసిద్ధి.

**సైంటిఫిక్ నిరూపణ:** హార్వర్డ్ మెడికల్ స్కూల్ (USA) మరియు ఎన్ఐఎంహెచ్ఎన్ఎస్ (NIMHANS- India) అధ్యయనాల ప్రకారం, ఈ మంత్రంలోని మహాప్రాణ అక్షరాల కూర్పు దేహంలో 'లో-ఫ్రీక్వెన్సీ వైబ్రేషన్స్' సృష్టిస్తుంది.

**ఆయుష్షు పెంపు:** ఈ వైబ్రేషన్స్ శరీరంలో దీర్ఘకాలిక వాపును (Chronic Inflammation) తగ్గించి, ప్రమాదకరమైన 'సైటోకిన్' (Cytokines) స్థాయిలను నియంత్రిస్తాయి. ముఖ్యంగా కణాల లోపల ఉండే 'టెలోమెరేస్' (Telomerase) అనే ఆయుష్షు ఎంజైమ్ను చురుగ్గా మారుస్తాయి. దీనివల్ల కణాలు ముసలిబారిపోవడం (Cellular Senescence) నెమ్మదిస్తుంది.

ప్రశ్న 7

‘ఓం’ కారం (Pranava Nada) చదవడం వల్ల గుండెకు జరిగే లాభం ఏమిటి?

జవాబు: వేద మంత్రాలకు మూలం ఈ ఓంకారమే. జర్మనీలోని మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ పరిశోధన ప్రకారం, ‘ఓం’ అని దీర్ఘంగా పలికినప్పుడు వచ్చే అనునాదం (Resonance) కచ్చితంగా 0.1 Hz పౌన:పున్యానికి వస్తుంది (ఇది భూమి సహజ పౌన:పున్యం). దీనివల్ల ‘హార్ట్ రేట్ వేరియబిలిటీ’ HRV) పెరుగుతుంది. ఎవరికైతే గుండె లయ (HRV) ఎక్కువగా ఉంటుందో, వారు వందేళ్లు దాటి జీవిస్తారని మెడికల్ సైన్స్ ఘంటాపథంగా చెబుతోంది.

ప్రశ్న 8: ఈ మంత్రాలను ఎవరు, ఎక్కడ, ఎంతసేపు చదవాలి? (The Protocol)

జవాబు: మంత్రం అనేది ఒక బయోలాజికల్ టూల్ (Biological tool). దానికీ కులానికీ, మతానికీ సంబంధం లేదు.

ఎవరు చదవాలి?: ఎవరైనా చదవచ్చు. స్త్రీలు, పురుషులు, పిల్లలు, పెద్దలు ఎవరైనా ఉచ్చారణ దోషం లేకుండా స్పష్టంగా పలకగలిగే ప్రతి ఒక్కరూ చదవవచ్చు.

ఎక్కడ చదవాలి?: ఇంట్లో గాలి, వెలుతురు ధారాళంగా వచ్చే చోట లేదా ఆరుబయట. ఎందుకంటే, మహాప్రాణాలు పలికేటప్పుడు ఊపిరితిత్తులకు స్వచ్ఛమైన ఆక్సిజన్ అవసరం.

ఎంతసేపు చదవాలి?: రోజంతా జపమాలలు పట్టుకుని కూర్చోవాల్సిన పనిలేదు. ఉదయం ప్రశాంతమైన వాతావరణంలో కేవలం 10-15 నిమిషాలు లయబద్ధంగా పఠిస్తే చాలు. ఇది డాక్టర్ హెర్బర్ట్ బెన్సన్ చెప్పిన ‘రిలాక్సేషన్ రెస్పాన్స్’ (Relaxation Response) ను యాక్టివేట్ చేసి, రోజంతా కణాలను సేఫ్ మోడ్లో ఉంచుతుంది.

శాస్త్రీయ ఆధారాలు (Bilingual Proofs)

Proof 1: వేద మంత్రాల లయబద్ధమైన పఠనం శరీరంలో ఒక ‘బయో-ఎకౌస్టిక్ రెజోనెన్స్‘ (జీవ-ధ్వని అనునాదం) సృష్టిస్తుందని నేషనల్ బ్రెయిన్ రీసెర్చ్ సెంటర్ (NBRC) నిరూపించింది. ఈ ప్రక్రియ వల్ల శరీరంలో ఒత్తిడి తగ్గి, కణాలలో ‘టెలోమెరేస్’ (Telomerase) అనే ఎంజైమ్ చురుగ్గా మారుతుంది. సైన్స్ ప్రకారం, ఈ ఎంజైమ్ నేరుగా మనిషి కణాల ఆయుష్షును పెంచడానికి మరియు జన్యువుల మరమ్మత్తుకు కారణమవుతుంది.

Proof 2:

ఎయిమ్స్ (AIIMS) మరియు ఐఐటీ ఢిల్లీ సంయుక్తంగా నిర్వహించిన fMRI పరిశోధనల్లో, గాయత్రీ మంత్రం పఠించడం వల్ల మెదడులోని ప్రీఫ్రంటల్ కార్టెక్స్ అత్యంత చురుగ్గా మారినట్లు తేలింది. ఈ నాడీ ఉత్తేజం వల్ల వయసు పైబడే కొద్దీ వచ్చే ‘మతిమరుపు’ (Dementia) వంటి మెదడు సంబంధిత వ్యాధులు రాకుండా అడ్డుకోబడతాయి.

Proof 3:

ఇటలీ పరిశోధకుడు డాక్టర్ లూసియానో బెర్నార్డి నిర్వహించిన అధ్యయనంలో, వయోజనులు లయబద్ధంగా మంత్రాలను పఠిస్తున్నప్పుడు వారి శ్వాస రేటు సహజంగానే నిమిషానికి కచ్చితంగా 6 శ్వాసలకు పడిపోయిందని నిరూపించబడింది. ఈ కచ్చితమైన ఫ్రీక్వెన్సీ నేరుగా వేగస్ నెర్వ్‌ను ప్రేరేపించి, అత్యంత లోతైన శారీరక ప్రశాంతతను మరియు మెరుగైన గుండె ఆరోగ్యాన్ని ఇచ్చిందని స్పష్టమైంది.

ఆధారం: బ్రిటీష్ మెడికల్ జర్నల్ (BMJ), సంపుటం 323, పేజీలు 1446–1449. ★

## పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది

**సుభద్రానిలయం :–** తేది:24.06.2026న భైంసా టౌన్ పోలీస్ శాఖ వారి మార్గదర్శకత్వంలో, భైంసా జిల్లా, ఫూలేనగర్, సుభద్రానిలయం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల (EM)లో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.



ఎస్ఐ శ్రీ దయాల్ సింగ్ గారు, ఎస్ఐ శ్రీ నవనీత్ రెడ్డి గారు మరియు వారి బృందం ఉన్నత పాఠశాల విద్యార్థులతో సంభాషించి, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం, ఈవ్ టీజింగ్ మరియు అతివేగంగా వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

ఈ విలువైన మరియు విజ్ఞానదాయకమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు, పాఠశాల కమిటీ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు భైంసా టౌన్ పోలీస్ శాఖకు మరియు వారి బృందానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ★




**ఎల్లారెడ్డి:–** శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఇందూర్ విభాగ్ – కామారెడ్డి జిల్లాలో ఎల్లారెడ్డి పట్టణంలో స్థానిక కార్యకర్తల సహకారంతో నూతనంగా శ్రీ సరస్వతీ శిశు మందిర్ ప్రాథమిక పాఠశాల ప్రారంభించారు. కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రీ సరస్వతీ విద్యాపీఠం ప్రాంత సంఘటన కార్యదర్శి శ్రీ పతకమూరి శ్రీనివాసరావు.

**ఒక దారి మూసుకుపోయినప్పుడు తప్పకుండా మరో దారి తెరిచి ఉంటుంది.**
**దాన్ని గుర్తించగలగడమే విజయానికి మార్గం**
**– అలెగ్జాండర్ గ్రామంబెల్**

# గురుపూర్ణిమ



✍ - కోట లక్ష్మీఅన్నపూర్ణ

**నారాయణ సమారంభాం వ్యాసశంకర మధ్యమాం ।**
**అస్మదాచార్య పర్యంతాం వందే గురుపరం పరాం ॥**

వ్యాస భగవానుడు జన్మించిన ఆ శుభదినం గురుపూర్ణిమగా పిలువబడే ఆషాఢ పూర్ణిమ. పూర్ణిమ నాటి వెన్నెల సమస్త ప్రాణికోటికి ఆహ్లాదాన్ని కలిగించినట్లే వ్యాసదేవుడు తన జ్ఞానమనే వెలుగుతో సమస్త మానవాళికి భక్తి జ్ఞానానాలను ప్రసాదించాలని

**అశ్వత్థామ బలిర్వ్యాస: హనుమానశ్చ విభీషణ: ।**
**కృప: పరశురామశ్చ సప్తైతే స్థిర జీవన: ॥**

సప్త చిరంజీవులలో వేద వ్యాసుడు ఒకరు. సత్యవతీ పరాశరులకు జన్మించిన వేదవ్యాసుని అసలు పేరు కృష్ణద్వైపాయనుడు. వేదాలను విభజించడం వలన వేదవ్యాసుడైనాడు. భాగవతము, అష్టాదశ పురాణాల ద్వారా జనులకు వ్యాస మహర్షి చేసిన సేవ అనితరసాధ్యమైనది. అటువంటి వ్యాసమహర్షిని స్మరించుకుంటూ వ్యాసపూర్ణిమను గురుపూర్ణిమ అని అంటూ అషాఢ పూర్ణిమను పవిత్రంగా భావిస్తూ ఆనాడు గురుపూజ చేయడం ఆచారంగా వస్తున్నది. ఇది గురువుల పట్ల తమకు గల కృతజ్ఞతను వెల్లఇంచుకోవడమే. బ్రహ్మ విష్ణు శివాత్మక రూపమైన గురువు శిష్యులలోని అజ్ఞానమనే చీకటిని పారద్రోలి జ్ఞానమనే వెలుగును ప్రసాదిస్తాడు. గురువు నిస్వార్థంగా వాత్సల్యంతో శిష్యుడిని జ్ఞానిగా తీర్చిదిద్దాలను కుంటాడు. "శిష్యాదిచ్ఛేద్ పరాజయం" అని తన శిష్యుడు తనను మించిన వాడు కావాలని కోరుకుంటాడు. అందుకే తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుకే దక్కుతుంది. ఒకప్పుడు గురుకులాలు ఉండేవి. గురువులు స్వతంత్రులై విద్యాలను నేర్పించే వారు. రాజకుమారులు కూడా వివిధ శాస్త్రాలలో శిక్షణను పొందేవారు, శిష్యులు మన: స్థితిని క్షుణ్ణంగా పరిశీలించి వారి యోగ్యతలను బట్టి, ప్రవృత్తిని బట్టి గురువులు విద్యలు నేర్పించేవారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక శిష్యులు గురుదక్షిణ సమర్పించి తిరిగి వెళ్లేవారు. గురువులు శిష్యులను ఆశీర్వదించి ఉపదేశాలు, ఇచ్చేవారు. మార్గదర్శక సూత్రాలను బోధించేవారు. శిష్యులు ఈ ఆజ్ఞకు బద్ధులై జీవితాన్ని గడిపేవారు. లౌకిక విద్యలుకానీ, ఆధ్యాత్మిక విద్యలు కానీ, బోధించి మేలు కలిగించే గురువుల పట్ల విశ్వాసాన్ని , భక్తి భావాన్నీ కలిగి వుండాలి. గురు భక్తి మహిమ వర్ణనాతీతం. గురువు అనుగ్రహిస్తే భగవంతుడు అనుగ్రహిస్తాడు. ముక్తికాంత తనంత తాను వర్తిస్తుంది. గురువు మార్గదర్శకత్వంలోనే విద్యలు రాణిస్తాయి. శిష్యుని మనస్సులోని అంధకారాన్ని తుడిచివేసి వారితో జిజ్ఞాసను రేకెత్తించి జ్ఞాన సముపార్జన చేసేందుకు సహకరించిన గురువు సాక్షాత్తు భగవత్స్వరూపుడే. గురువు అనుగ్రహానికి పాత్రులయ్యేల నడుచుకోవాలి.



గురువు పట్ల విశ్వాసాన్ని, భక్తి భావాన్ని కలిగి ఉండాలి. గురువు అనుగ్రహిస్తే భగవంతుడు అనుగ్రహిస్తాడు. ముక్తి కాంత ఆనందాన్ని ఇస్తుంది. గురువు ఆజ్ఞను శిరసావహించి జ్ఞానాన్ని పొంది లోక కళ్యాణానికి

పాటుపడిన మహానుభావులెందరో ఉన్నారు.రామకృష్ణ పరమహంసకు శిష్యుడైన నరేంద్రుడు స్వామి వివేకానందుడై భారతదేశ వైభవాన్ని దశదిశలా చాటి చెప్పాడు. మనిషి మొదట ఈశ్వరుణ్ణి ఆరాధిస్తాడు. ఈశ్వరుడు సద్గురువు రూపంలో వచ్చి బోధిస్తాడు. గురుబోధవల్ల ఆత్మసాక్షాత్కారం కలుగుతుంది. గురువు యొక్క ఆగ్రహానికి ఎపుడూ గురికాకూడదు. గురుబోధవల్ల ఆత్మ సాక్షాత్కారం కలుగుతుంది.

**బ్రహ్మస్థానేకృతం పాపం విష్ణుస్థానే వినశ్యతి ।**
**విష్ణుస్థానేకృతం పాపం శివస్థానే వినశ్యతి ॥**
**శివ స్థానేకృతం పాపం గురుస్థానే వినశ్యతి ।**
**గురుస్థానే కృతం పాపం నాస్తిస్థానే వినశ్యతి ॥**

బ్రహ్మ వద్ద చేసిన తప్పులు విష్ణువు వద్ద చెప్పి దిద్దుకోవచ్చు. విష్ణువు వద్ద చేసిన తప్పులు శివుని వద్ద చెప్పి దిద్దుకోవచ్చు. శివుని వద్ద చేసిన తప్పులు గురువు వద్ద చెప్పి తప్పించుకోవచ్చు. గురువు వద్ద చేసిన తప్పులు ఎవరి వద్దా దిద్దుకోలేము. ఈ విషయాన్ని గుర్తించి గురువు పట్ల భక్తివిశ్వాసాలను ఉంచి గురువనుగ్రహంతో పాటు భగవదనుగ్రహాన్ని కూడా పొందాలి. ★



**ఘట్టుప్పల్ :–** నల్గొండ విభాగ్ లోని యాదాద్రి భువనగిరి జిల్లా లోని శ్రీ సరస్వతీ శిశు మందిరము – ఘట్టుప్పల్ సంచాలితముగా శ్రీ సరస్వతీ బాల సంస్కార కేంద్రము. ప్రధానాచార్యులు గౌరవనీయులు సత్యనారాయణ గారు, ప్రబంధాకారిణి కోశాధికారి గౌరవనీయులు శ్రీ శ్యామ్ గారు, విభాగ్ అకాడమిక్ ఇంచార్జ్ గౌరవనీయులు నరేంద్ర గారు. ★

### జీవిత సత్యం

**విత్తనం భూమిని చీల్చుకుని పైకి వచ్చినప్పుడు**

**ఎలాంటి శబ్దం చేయదు**

**అదే వృక్షం భూమిపై కూలినపుడు పెద్ద శబ్దం చేస్తుంది.**

**పతనంలో శబ్దం ఉంటుందేమో కానీ...**

**ఎదగడంలో మాత్రం నిశ్శబ్దంగా ఉండాలి.**

**నేర్చుకోవడం ఎప్పుడూ మానుకోకు..**

**ఎందుకంటే జీవితం ఎప్పుడూ ఏదో ఒకటి నేర్పిస్తూనే ఉంటుంది.**

**దేనిగురించి ఎక్కువగా ఆలోచించకు.**

**నీగురించి నువ్వు ఆలోచించు...!!** ★

పద్యం-పరమార్థం

# కలాల్లో కర్షకుని కన్నీళ్ళు

ఆచార్య కసిరెడ్డి వేంకటరెడ్డి



ఇవాళ కర్షకుల కడగండ్లకు సంబంధించిన అంశాలు వార్తలు-వార్తలుగా వింటున్నాం. ఈ కడగండ్లు ఇవాల్టివి కావు. ఇవి అనాదిగా ఉన్నవే. ముఖ్యంగా రజాకర్ల అండతో రాజ్యపరిపాలన చేసిన ఏడవ నిజాం పరిపాలనలో తెలంగాణ రైతుల గురించి కాపుబిడ్డ పేరిట ఒక పద్య కావ్యాన్నే రచియించిన కర్షక కవి శ్రీ గంగుల శాయిరెడ్డి గోలకొండ కవుల సంచికలోనూ కొన్ని పద్యాలు వ్రాశారు. ఈనాడు తెలంగాణలో (నిజాం సంస్థానంలో) తెలుగు కవులే లేరు అని ఒకరన్న కారణంగా 1934లో గోలకొండ పత్రిక సంపాదకులైన శ్రీసురవరం ప్రతాపరెడ్డి గారు 354 మంది కవుల పద్యాలతో ఈ సంచిక వెలువరించారు.

అందులోని 270వ కవిగా ఉన్న శ్రీ గంగుల వారు వ్రాసిన రెండు పద్యాలలోని ఒక పద్యం చూద్దాం! నాటి కర్షకుణ్ని ఆయన దర్శించిన తీరుతెన్నులను గూర్చి తెలుసుకొందాం!

**సీ॥ నీజాతివారలు రాజువై యుండియు**
**కనజాలరైరి నీ కష్టమెల్ల**
**నీ కాలమందు జన్మించిన యా జమిం**
**దారులు గనరునీ తాపమెల్ల**
**నీ శాఖలో ధన నిలయురౌ కొందఱు**
**పరికింపలేరు నీ బాధలెల్ల**
**నీ తెగలో విద్య నేర్చిన బియ్యేలు**
**లిఖియింప రైరి నీ లేములెల్ల**

**గీ॥ న్యాయవాదులు నీవారలడుగ రైరి**
**న్యాయమూర్తులు నీ వారల రయరైరి**
**ఇంక పెరవారిముచ్చట లెందుకయ్య**
**కర్షకా! నీదు కష్టముల్ గాంతులెవరు?**

నిజాం సంస్థానంలో దోమకొండ, గద్వాల, వనపర్తి, గోపాల్‌పేట, సదాశివపేట, మెదక్, సిర్నాపల్లి వంటి చాలా చాలా చిన్న సంస్థానాలకు రెడ్లే పరిపాలకులుగా ఉండేవారు. రైతుల్లో ఎక్కువ శాతం రెడ్లే ఉండేవారు. ఈ విషయమే ప్రస్తావిస్తూ కవి శాయిరెడ్డి పై పద్యంలో ఇలా అంటున్నారు.

నీ రైతు కులానికి చెందిన వారే రాజులుగా ఉన్నాగాని, ఓ కర్షకా! వారు నీ కష్టాలను చూడడం లేదు. నీ వంశంలో జన్మించిన ఆ జమీందారులు నీ తాపాన్ని దూరం చేయడానికి పూనుకోవడం లేదు. నీ శాఖలో దనవంతులెందరో ఉన్నారు; కాని వరెవ్వరూ నీ బాధలను పట్టించుకోవడం లేదు. నీ వంటి రైతుల తెగల్లో బియ్యేల వరకు చదువుకొన్న వారిలో ఎవరూ కూడా దారిద్ర్యాన్ని గూర్చి కనీసం వ్రాయడమైనా లేదు.

న్యాయవాదులు రెడ్లున్నారు; కాని వారు నీ గురించి వాకబు చేయనే చేయరు. నీ వారల్లో న్యాయమూర్తులెందరో ఉన్నారు; కాని వారెవరూ నీ గురించి తెలుసుకోవడం లేదు. నీకు సంబంధించిన వారే యిలా ఉంటే ఇక ఇతరుల గురించి చెప్పే దేమున్నది! ఓ రైతన్నా! ఇలాంటి పరిస్థితులలో నీ కష్టాలు పట్టించుకొనే వారెవ్వరు! నీ కష్టాలు తీర్చేవారెవ్వరు!

తెలంగాణ 8 జిల్లాలు, మహారాష్ట్ర 5 జిల్లాలు, కర్ణాటక 3 జిల్లాలు మొత్తం 16 జిల్లాలన్న మాట నిజాం సంస్థాన మంటె. ఈ 16 జిల్లాల్లో నిజాం పాలన క్రింద 14 చిన్న సంస్థానాలుండేవి. 500 మంది జాగిర్దార్లుండేవారు. నిజాంకు మతోన్మాద రజాకర్ల అండదండలుండేవి. పగటిపూట పోలీసుల పాలన, రాత్రిపూట రజాకర్ల పాలన నడిచేది.

వ్యవసాయదారుడే పంటాపాడికీ మూలాధారంగా ఉండేవాడు. కోళ్ళూ-గొఱ్ఱెలూ-మేకలూ అందరూ పెంచినా

ఆవులూ-గేదెలూ- వ్యవసాయం మాత్రం ప్రధానంగా కర్షకుల చేతుల్లో ఉండేవి. భూస్వాములు భోగలాలసులై మధ్య దళాదారుల మీద ఆధారపడేవారు. ఈ దళారులు నయా భూస్వాములయ్యేవారు. మిత్తీ-వడ్డీ-నా గులతో వీరు ప్రజల్ని పీడించేవారు. మొత్తం మీద కర్షకుడు కేంద్రబిందువై నాగళ్ళు చేసిన వారికి, వృత్తిపనులు చేసిన చాకలి-మంగలి, కమ్మరి, కుమ్మరి, మాదిగ తదితరులందరికి తన ఆదాయంలోను ఎంతో కొంత అదీ లెక్కకాడికే ఇచ్చేవాడు. ఇలా రైతు తన సంపాదనలో కేంద్ర బిందువై అందరికీ ఇచ్చే స్థాయిలో ఉండేవాడు.

కాలం సరిగా ఉండి పంట బాగా పండినప్పుడు రైతు అందరికీ బంధువుగానే కనిపించేవాడు. కాని కాలం సరిగా కాకపోతే కర్షక కుటుంబం ఉరితాళ్లవైపు చూచె పరిస్థితు లేర్పడేవి.

ఇది అనాదిగా జరుగుతున్నదే అయినా ముఖ్యంగా అసఫ్జాహీల (నిజాంల) కాలమైన 1724 నుండి 1948 సెప్టెంబర్ 17 వరకు మరీ కష్టకాలంగా చరిత్రలో నిలిచింది. అందుకే గంగుల శాయిరెడ్డి గారు రైతులు తమ తమ పొలాలు వదిలిపెట్టి ఇతర స్థలాలకు కూలీ-నాలీకి వెళ్ళారు అన్నారు. అగ్రహారాలున్న వారు కూడా వదలి వెళ్ళారన్నారు. బంజరు భూములు దున్నుకొని బతుకుతున్న వారు మరీ దుర్గతిపాలయ్యారన్నారు. కౌలుదార్లు పిల్లా మేక అమ్ముకొన్నా ఆకలితో నకనకలాడిపోయే వారన్నారు.

ఒకప్పుడు పరిపాలనాధికారులున్నా, బంధువుల బలగం ఉన్నా, విద్యావంతులున్నా, కొందరు ధనికులున్నా ఎవరూ ఆదుకోకపోతే ఆ కర్షకుడు బ్రతికే దెట్టా అని ప్రశ్నిస్తున్నారు.

ఇదే విధంగా నెల్లూరు ప్రాంతంలో కవికోకిల శ్రీ దువ్వూరి రామిరెడ్డి గారు కృషీవలుడు అనే పద్య కావ్యం వ్రాశారు. అందులో కర్షకుని ఔన్నత్యము, ఉదారత్వం తో పాటు కష్టాలు-కడగండ్లూ వర్ణించారు. ఇలా కర్షకుని కన్నీటిని కలాలు వర్షించాయి. కవితల పంటలు పండించాయి.

★

(9వ పుట తరువాయి భాగం ...)

**స్థాపించిన షణ్మతాలలో శాక్తేయం ఒకటి.**

స్త్రీలు, భోజనం, నైవేద్యం, శక్తి ప్రదక్షనం సంఘటితతత్త్వానికి నిదర్శనాలు. అదీగాక స్త్రీశక్తి స్వరూపిణి. అందుకే ఇది శాక్తేయంలో అంతర్భాగమైంది.

ఇక ఆచారాలు రంగమెక్కడం, సాక పట్టడం, గావు పట్టడం, పోతరాజు విన్యాసం, భవిష్యవాణి, అమ్మవారలతో పోతరాజు ఊరేగడం, ఆలయ ప్రాంగణంలో బోనం కుప్పలువేసి ప్రసాదంగా పంచడం, ఆపంచిన ప్రసాదాన్ని పొలాల్లో బావుల్లో చల్లుకోవడం మొదలైన ఆచారసంప్రదాయాలు అందరిలో సంఘటిపు శక్తినిపెంచుతున్నాయి. ఇక మాత్రారాధన- ఆదిశక్తి తదితరాంశాలు బోనాలు శాక్తేయంలో అంతర్భాగమని నిరూపిస్తున్నాయి. ★



శ్రీవిద్యారణ్య ఇంటర్నేషనల్ స్కూల్, శ్రీశారదాధామము మాతృహస్తేభోజనము ★

# సాంస్కృతిక పరమైన స్వరాజ్య సాధకుడు తిలక్



- అన్నావజ్జల శ్రీనాథరావు

**"స్వ**రాజ్యం నా జన్మ హక్కు, దాన్ని సాధించే వరకు పోరాడతాను" అని నినదించి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని కాంక్షించిన తొలితరం స్వాతంత్ర్య సమర యోధుడు బాలగంగాధర్ తిలక్. అలాగే "నా విశ్వాసాలను ఏ అస్త్రము ఛేధింపజాలదు, ఏ అగ్ని దహింపజాలదు, ఏ ప్రవాహం కొట్టుకునిపోజాలదు, ఏ ప్రభంజనం పెకిలింపదు' అని గర్జించిన ధీరుడు. అప్పటి జాతీయ నాయకులు శ్రీ లాలా లాజపత్ రాయ్, శ్రీ బిపిన్‌చంద్రపాల్, శ్రీ అరవిందో ఘోస్ (తర్వాతి కాలంలో మహర్షి అరవిందులు)లతో కలసి స్వదేశీ ఉద్యమాన్ని 1905లో కలకత్తాలో తీవ్రతరం చేసారు. విదేశీవస్తు బహిష్కరణ చేస్తూ, చేనేత మొదలైన దేశీయ ఉత్పత్తులను తిరిగి పునరుద్ధరించి, ప్రజలు భారతీయ జాతీయతను పెంపొందించుకోవాలని స్వదేశీ ఉద్యమ ముఖ్య ఉద్దేశం.



బాలగంగాధర్ (కేశవ్) తిలక్ 23జులై1856లో మహారాష్ట్ర రత్నగిరిలో చిత్పావన్ బ్రాహ్మణ కుటుంబంలో పార్వతీబాయి, గంగాధర్ తిలక్ లకు జన్మించారు, తండ్రి సంస్కృత పండితుడు. తరువాత ఆ కుటుంబం పూణే నగరంలో స్థిరపడ్డారు. డెక్కన్ కాలేజీనుంచి 1877సం॥లో ఆయన గణితం, సంస్కృతంలో ప్రథమ శ్రేణి పట్టభద్రులు. 1879లో ముంబై ప్రభుత్వ లా కాలేజి నుంచి న్యాయశాస్త్రంలో కూడా పట్టభద్రులైయారు.

అయితే.. తిలక్ కి చిన్నతనం నుంచే స్వతంత్ర భావాలు జాస్తి. అన్యాయాన్ని సహించేవారే కాదు. ఓ కాలేజీలో మొదట అధ్యాపకునిగా చేరారు. ఆ తర్వాత మెకాలే విద్యా విధానం నచ్చక, తన స్నేహితులతో కలిసి 1880 లో డెక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి, జాతీయభావాలతో విద్యను బోధించే పాఠశాలను ప్రారంభించారు. దీని ద్వారా విద్యార్థులలో జాతీయ భావాలను ప్రేరేపించారు. 1890లోనే తిలక్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మితవాదులైన గోపాలకృష్ణ గోఖలే వంటి అప్పటి కాంగ్రెస్ నాయకులు, బ్రిటిషు వారి ఆధీనంలోనే ఉంటూ, బారతదేశ పరిమిత స్వయంప్రతిపత్తి కోసం పాలకులకు విజ్ఞప్తి చేస్తుండేవారు. తిలక్ వారి పంథాను వ్యతిరేకించి పూర్ణస్వరాజ్యం కోసం పిలుపునిచ్చారు.

**హిందువుల సంఘటనకు "గణేష్ ఉత్సవాలు"**

బహిరంగసభలకు, ర్యాలీలకు అనుమతిలేని రోజులలో వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహించి ధార్మిక వేదికలను రాజకీయ చైతన్యానికి ఉపయోగించారు. 1893లో మొట్టమొదటిసారి గణపతి ఉత్సవాలను పుణేలోని శనివార్ వాడలో పది రోజులపాటు పెద్ద ఎత్తున నిర్వహించారు. దీని ద్వారా ప్రజలను సమీకరించడం, వారిని జాతీయోద్యమం వైపు నడిపించడం

మొదలుపెట్టారు. పది రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలలో అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలను, ప్రాచీన జానపద కళలను పరిచయం చేయడంతో పాటు వాటి ద్వారా భారతీయులలో స్వాభిమానాన్ని మేల్కొల్పడం ఆయన ప్రణాళిక. ధార్మిక ఉపన్యాసాలలో దేశభక్తిని రంగరించి, స్వాతంత్రోద్యమం వైపు యువకులను ఆకర్షించే వారు. అలాగే శివాజీ జీవితం నుంచి ప్రేరణ పొందాలని ''శివాజీ జయంతి'' వేడుకలను 1895లో తిలక్ ప్రారంభించారు. ఈ రెండు ఉత్సవాలు అనతికాలంలోనే మహారాష్ట్రతో పాటు దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. ఈ సామాజిక ఉత్సవాలలో కుల మత ప్రాంతాలకు అతీతంగా భారతీయులందరూ పాల్గొన్నారు, ఇప్పటికీ పాల్గొంటున్నారు.

**తిలక్, వివేకానంద అంటే ఒకరంటే ఒకరికి గౌరవం..**

తిలక్, స్వామి వివేకానందలకు ఒకరంటే మరొకరికి గౌరవం ఉండేది. 1892లో ఒక రైలు ప్రయాణంలో వారు అనుకోకుండా కలుసుకున్నారు. వివేకానందకు తన ఇంట్లో ఆతిథ్యం ఇచ్చారు. వివేకానంద చిన్న వయస్సులోనే మరణించినప్పుడు తిలక్ కేసరి పత్రికలో నివాళులు అర్పిస్తూ –19 వ శతాబ్దపు ఆది శంకరాచార్యులు వివేకానంద' అని కీర్తించాడు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రారంభకులు డాక్టర్ కేశవరావ్ హెడ్గేవార్ తిలక్ ను అమితంగా గౌరవించేవారు. 1920లో జాతీయ కాంగ్రెస్ మహాసభలు నాగపూర్ లో జరపాలని నిర్ణయించారు. ఆ సభల నిర్వహణా కార్యదర్శిగా హెడ్గేవార్ వ్యవహరించారు.

అయితే.. కఠినమైన జైలు జీవితం గడుపుతూ కూడా తిలక్ తన రచనలను ఆపలేదు. జైల్లో కఠిన శిక్ష అనుభవిస్తూ ఆయన ఎన్నో మహద్గ్రంథాలు వ్రాసారు. ఆయన భగవద్గీత వ్యాఖ్యానం –గీతా రహస్యం' నిగూఢమైన నిర్వచనాలు ఎన్నో తెలిపింది; కర్మయోగానికి, మనిషి క్రియాశీలతకి కొత్త నిర్వచనం చెప్పింది. – 'ఆర్కిటిక్ హోం అఫ్ వేదాస్', –'ఓరియన్' (నక్షత్ర సమూహం) ఆయన ఇతర రచనలు. తిలక్ – 'సంపూర్ణ రచనలు' గ్రంథానికి ముందు మాట వ్రాస్తూ మహర్షి శ్రీ అరవింద ఇలా అంటారు–తిలక్ పరబ్రహ్మ స్వరూపం లాగా స్వయం ప్రకాశకులు, ఆయన ప్రసంగాలు సూటిగా స్వచ్ఛంగా ఉంటాయి అని ప్రకటించారు.

తిలక్ ను ఒక విలేకరి "స్వాతంత్ర్యం లభిస్తే ప్రభుత్వంలో ఏ మంత్రిత్వ శాఖను తీసుకుంటారు?" అని ఓ విలేఖరి అడిగితే తిలక్ చెప్పిన సమాధానం "దేశానికి స్వతంత్రం వస్తే నేను ప్రభుత్వంలో చేరను. నేను మా జిల్లా రత్నగిరికి వెళ్లి ఇంతకు ముందుపని చేసిన పాఠశాలలో ఉపాధ్యాయునిగా చేరతాను. ఎందుకంటే జాతి నిర్మాణం తరగతి గదిలోనే జరుగుతుంది" అని చెప్పారు. అంతా ఉపాధ్యాయ వృత్తిని, పాత్రికేయ వృత్తిని కూడా తిలక్ ప్రేమించారు. ★

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలల్లో "పర్యావరణ దినోత్సవం"

**ప**ర్యావరణ దినోత్సవం శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలల్లో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు, ఆచార్యులు తమ తమ పాఠశాలల్లో వృక్షారోపణ చేశారు. వేంకట రమణ కాలనీలో జరిగిన పర్యావరణ దినోత్సవంలో విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాస రావు గారు పాల్గొని, వృక్షారోపణం చేశారు.



పర్యావరణ దినోత్సవం సందర్భంగా కొన్ని పాఠశాలల్లో విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఇందులో పర్యావరణంపై స్పృహ

(తరువాయి భాగం 24వ పుటలో...)

# తెలంగాణ విమోచన దినోత్సవ చిత్రమాలిక




బాదేపల్లి



భీంగల్



ధూల్‌పేట



కందికల్‌గేట్



కార్వాన్



ముధోల్



సదాశివపేట



సంగారెడ్డి

# గాయత్రీయజ్ఞ కార్యక్రమాల దృశ్యమాలిక



ఆర్మూరు



అశోక్‌సింఘాల్



బోధ్



చెన్నూరు



కల్వకుర్తి




కామారెడ్డి



కార్వాన్



కేశవనగర్



మాదన్నపేట



ఆల్విన్‌కాలనీ

# గాయత్రీయజ్ఞ కార్యక్రమాల దృశ్యమాలిక



ఆర్.కె.విద్యాలయం-ఖమ్మం



సాయినగర్-వనపర్తి



సరూర్‌నగర్



షాద్‌నగర్



శంషాబాద్



శ్రీశారదాధామము



శివరాంపల్లి



సూర్యాపేట




రామాయంపేట

# శిశుమందిర్ పాఠశాలలలో యోగ దినోత్సవ వేడుకలు



పాల్వంచ



నల్గొండ



దుండిగల్



చాగలమర్రి



హుస్నాబాద్



ఆసిఫాబాద్



నాగర్‌కర్నూల్



ముథోల్

# శిశుమందిర్ బాలలు గీసిన చిత్రాలు




సి.వి.మణితేజ 5వ తరగతి–బేతంచర్ల



యం.సంగీత్–3వ తరగతి–గట్టుప్పల్



పి.అరవింద్–2వ తరగతి–జవహర్‌నగర్



రిషిక దుర్గసాయి–4వ తరగతి–కల్వకుర్తి



కె.హర్షవర్ధన్–7వ తరగతి–కందికల్‌గేట్



సుప్రియ–6వ తరగతి – మాదన్నపేట

జి.కె.

# లోక జ్ఞానము - 212



అయాచితుల లక్ష్మణరావు

## జూన్ 2026 "స్ఫూర్తి" ఆధారంగా

1. కవి బ్రహ్మ ఎవరు ?
2. సంగచ్ఛధ్వం సంవదధ్వం ...... ఏ వేదంలోని సూక్తం ?
3. శ్రీకృష్ణకుచేలురు ఎవరి గురుకులంలో విద్యనభ్యసించారు ?

### ధర్మం - సంస్కృతి

4. భగవద్గీతలో చివరి అధ్యాయం పేరేమి ?
5. భీష్ముడు ఎవరి శిష్యుడు ?
6. కూర్మావతారం ఎన్నవ అవతారం ?

### గణిత - వైజ్ఞానిక అంశములు

7. త్రిభుజంలోని 3 కోణాల మొత్తం ఎంత ?
8. సున్నాను కనుగొన్నది ఎవరు ?
9. సాధారణ గది ఉష్ణోగ్రత వద్ద ద్రవరూపంలో ఉండే లోహం ఏది ?

### సామాజిక శాస్త్రాలు

10. ఆరావళి పర్వతాలు అధికంగా విస్తరించిన రాష్ట్రం ఏది ?
11. నర్మదానది జన్మస్థానం ఎక్కడ ఉంది ?
12. భారతదేశంలో విస్తీర్ణంలో రెండవ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది ?

### సమకాలీన అంశాలు

13. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఎవరు ?
14. రాజ్యసభ ఎన్నికల విషయంలో మధ్యప్రదేశ్‌లో ఎవరి నామినేషన్ తిరస్కరించారు ?
15. "ఫ్యూచర్ సిటీ" ఏ రాష్ట్రంలో నిర్మిస్తున్నారు ?

## లోక జ్ఞానము -211 సమాధానములు

1. సింహిక
2. దేవులపల్లి (కృష్ణశాస్త్రి)
3. పోతన
4. అయ్యప్పస్వామి
5. విష్ణువు
6. సరస్వతీమాత
7. $90^0$
8. ఆరు
9. అలెగ్జాండర్ ఫ్లెమింగ్
10. రాజస్థాన్
11. ఉత్తర దిశన
12. మహారాష్ట్ర
13. సువేందు అధికారి
14. టివికె (తమిళగ వెట్రి కళగం)
15. భారతీయ జనతాపార్టీ

## 143 జతపరచుము సమాధానాలు

1 చ. విష్ణువు
2 ట. శివుడు
3 త. శ్రీరాముడు
4 ప. సరస్వతీమాత
5 క. దుర్గ

## 144- జతపరచుము

| | | |
|---|---|---|
| 1. కేరళ | ( ) | క. దేవేంద్ర ఫడ్నవీస్ |
| 2. తమిళనాడు | ( ) | చ. రేఖాగుప్తా |
| 3. కర్నాటక | ( ) | ట. జోసెఫ్ విజయ్ |
| 4. ఢిల్లీ | ( ) | త. వి.డి.సతీషన్ |
| 5. మహారాష్ట్ర | ( ) | ప. డి.కె.శివకుమార్ |

విద్యార్థులు గానీ,
ఆచార్యులు గానీ మీ సమాధానాలను వ్రాసి స్ఫూర్తి విభాగానికి తపాల / కొరియర్ ద్వారా పంపగలరు.
(లేదా)
sphoortissvp@gmail.com కి మెయిల్ ద్వారా పంపగలరు.

# మీపిల్లలకు "పౌరవిధులు" - నేర్పుతున్నారా!



✍ - లింగం సుధాకర్ రెడ్డి

రాష్ట్రీయ స్వయంసేవక సంఘ (RSS) కు 100 సం॥లు నిండాయి. RSS దేశమంతటా విస్తరించింది. RSS లో పెరిగిన వారు సమాజంలోని అన్నిరంగాల్లో ప్రవేశించి, వివిధ సంస్థల ద్వారా ఈ దేశ ఉన్నతికి పనిచేస్తున్నారు. ఇలా దేశవ్యాప్తంగా విస్తరించిన RSS **'పంచపరివర్తన'** పేరుతో సమాజ పరివర్తనకై దేశ ప్రజలకు ఈ సం॥మంతా అనేక కార్యక్రమాల ద్వారా వివరిస్తున్నది.

పంచపరివర్తన విషయాలలో **"పౌరవిధులు"** ఒకటి. ఈ నెల 15వ తేదీన ఈనాడు దిన పత్రిక లో **"కాస్త సివిక్ సెన్స్... కావాలి!"** అనే శీర్షికన నందనగిరి రమ్య గారు వ్రాసిన వ్యాసం చదివాక అందులోని విషయాలు కొన్ని మీ ముందుంచాలని అనిపించింది.

ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల్లో డెన్మార్క్ ఒకటి. అక్కడ ప్రతి అయిదు నిమిషాల నడక దూరంలో ఒక శుభ్రమైన పబ్లిక్ టాయిలెట్ కనిపిస్తుంది. రోడ్లపై గుంతలుండవు. ప్లాస్టిక్ బాటిళ్ళను పడేయడానికి ఎక్కిడి కక్కడ రీసైక్లింగ్ మెషీన్‌లు ఉంటాయి. మరి 140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో పరిస్థితి పూర్తిగా వ్యతిరేకం. అంత జనాభా ఉన్నప్పుడు నిర్వహణ కష్టం అంటుంటారు. ఎవరికి వారు, కచ్చితంగా పద్ధతులు పాటిస్తే చాలు కదా, కష్టం ఏముంది?

రోడ్డుమీద చెత్త వేయడం, గోడల మీద ఉమ్మడం, ఎక్కడపడితే అక్కడ మూత్ర విసర్జన చేయడం. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిం చడం, పర్యాటక ప్రాంతాల్లో గోడలమీద, పబ్లిక్ పార్కుల్లోని బెంచీల మీద పేర్లు చెక్కడం, బస్సు సీట్లను బ్లేడ్లతో కోయడం లాంటి వన్నీ మనకు సర్వసాధారణం. ఫుట్‌పాత్‌లు ఉన్నదే బైక్ నడపడానికి



అన్నట్లుగా ప్రవర్తిస్తారు. బస్సులోనో, ట్రైన్‌లోనో వెళ్తూ.. వ్యక్తిగత విషయాలు కూడా గట్టిగా ఫోన్‌లో మాట్లాడతారు. పెద్ద సౌండ్ తో వీడియోలు చూస్తారు. ఇవన్నీ తమ హక్కులుగా భావిస్తుంటారు చాలామంది. నిజానికి జనాభా ఎక్కువ ఉండటం మన సమస్య కాదు, ఉన్న జనాభాలో చాలామందికి ' సివిక్ సెన్స్' అంటే 'పౌరస్పృహ' లేక పోవడమే అసలు సమస్య. **'జపాన్‌లో ఎంత చక్కగా క్యూ పాటిస్తారో'** అంటూ ఆ రీల్స్‌ని షేర్ చేస్తారు. తాము మాత్రం ముందూ వెనకా చూడకుండా తోసుకుంటూ దూసుకెళ్తారు. బ్యాంకులు, ఆలయాలు, సినిమా థియేటర్లు... ఎక్కడైనా సరే పద్ధతిగా క్యూలో నిలబడటం చూశారా?

నేను ఎక్కువగా రైలు ప్రయాణాలు చేస్తుంటాను – ఈ వ్యాసం చదివాక నేను చూసిన అనేక విషయాలు మనసులో మెదలడం ప్రారంభమయ్యాయి. ప్లాట్ ఫారంపై కూర్చుని తిను పాదార్థాల పొట్లాలు ఖరీదు చేసుకొని వచ్చి, అందులోని పదార్థం తిన్నాక, రెండడుగుల దూరంలో చెత్త బుట్ట కనిపించినా వాటిలో వేయకుండా కూర్చున్న చోటే వదిలి వెల్లుతారు – రైల్లోనూ అంతే. టీ త్రాగుతారు ఖాళీ గ్లాస్ కూర్చున్నచోటే వదులుతారు. దిగేలోగా నాల్గు సార్లు వాష్ రూమ్‌కు వెల్లివస్తారు కానీ, ఆ ఖాళీ గ్లాసులను మాత్రం

వెంట తీసుకవెళ్లి అక్కడి చెత్త డబ్బాలో వేయరు.

సాటి మనుషులకు కనీస గౌరవం ఇవ్వడం చేతకాదు. చేసే పనిని బట్టి పేర్లు పెట్టేస్తారు. అంతేకానీ వాళ్లకీ ఒక పేరుంటుందని అనుకోరు. చెత్తను తీసుకెళ్లడానికి వచ్చే కార్మికులను **'చెత్తవాళ్లు'** అంటారు. మరి ఆ చెత్తను తయారు చేసినవాళ్లను ఏమనాలి? ఎవరికి వారు నేనొక్కణ్ణి చేస్తే ఏమవుతుందిలే? అనుకుంటారే తప్ప నేను మారితే నాతోపాటు మరికొందరు మారతారని అనుకోరు. చాలా దేశాలు సివిక్ సెన్స్ ప్రాధాన్యాన్ని పిల్లలకు చిన్నప్పటి నుంచే నేర్పిస్తారు. జపాన్‌లో పాఠశాల విద్యార్థులే తరగతి గదులను, టాయిలెట్లను శుభ్రం చేసుకుంటారు. దీని వల్ల చిన్నతనం నుంచే శ్రమ పట్ల గౌరవం, శుభ్రత పట్ల బాధ్యత పెరుగుతాయి. ఎంత దూరాన ఉన్నా ప్రజలు తమ చెత్తను తామే తీసుకెళ్లి చెత్తకుండీలో వేస్తారు. ఆఖరికి ఆడుకున్నాక గ్రౌండ్‌ని కూడా శుభ్రం చేసి ఇంటికెళ్తారు. స్విట్జర్లాండ్‌లో చెత్తను పారేయడానికి మున్సిపాలిటీ బ్యాగులను డబ్బులు పెట్టి కొనాలి. దీనివల్ల ప్రజలు చెత్తను తగ్గించడానికి ప్రయత్నిస్తున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి.

మన దేశమూ శుభ్రంగా ఉండి సందర్శకులను ఆకట్టుకోవాలంటే ముందు పౌరులు సివిక్ సెన్స్ అలవరచుకోవాలి. మన వీధి, మన ఊరు, మన బస్సు .... అన్న భావన ఉంటే దాన్ని బాధ్యతగా చూసుకోవడం చేతనవుతుంది. పెద్దల్ని చూసి పిల్లలూ నేర్చుకుంటారు. అంతేకాని అన్నీ ప్రభుత్వమే చూసుకుంటుందని మన ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే మన పరువును మనమే తీసుకున్న వాళ్ళమవుతాం. ★

(16వ పుట తరువాయి భాగం ...)

పెరిగే విధంగా పోటీలు నిర్వహించారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు.

మరో వైపు కరీనగర్ ఉన్నత పాఠశాల పర్యావరణ విభాగం, ప్రచార విభాగం అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించింది. పాఠశాల ఆచార్యులు స్వయంగా "సీడ్ బాల్స్" తయారు చేసి, సమాజానికి పంచిపెట్టారు. అలాగే తమ పాఠశాలలో వృక్షారోపణం నిర్వహించారు. ఆ తర్వాత పర్యావరణ హితమైన "పేపర్ బ్యాగులు" తయారు చేసి, 100 మందికి వాటిని పంచారు. ఈ విశేష ప్రయత్నం స్థానిక బస్తీ వాసులను విశేషంగా ఆకర్షించింది. ★

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**హుజూరాబాద్ :-** శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల హుజూరాబాద్ 2021-2022 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహింపబడినది. 60 మంది పూర్వ విద్యార్థుల, 8 మంది పూర్వాచార్యులు పాల్గొన్నారు.

ఆచార్యులు శ్రీ కళ్ళెపు సుధాకర్ రావు గారు



(ప్రధానాచార్యులు), పూర్వ ఆచార్యులు శ్రీ అప్పాజీ శ్రీనివాస్ గారు, శ్రీ తంగెళ్లపల్లి రమేశ్ గారు, శ్రీ యాళ్ళ రవీందర్ రెడ్డి గారు, శ్రీ కస్తూరి ఆంజనేయులు గారు, శ్రీ భాగవతుల శ్రీకాంత్ శర్మ గారు, శ్రీ భాషబోయిన చంద్రయ్య గారు, శ్రీ పెరక వెంకటేశం గారు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు, పూర్వ ఆచార్యులు పాఠశాలతో గల అనుభూతులను ఎంతో సంతోషంతో వ్యక్తం చేస్తూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

చివరగా పాఠశాల పూర్వ వైభవ స్థితికి తీసుకొని రావడానికి తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ★

**జ్ఞానముగల కుమారుడు తండ్రిని సంతోషపెడతాడు.**
**బుద్ధిలేని పుత్రుడు తన తల్లికి దు:ఖం కలుగజేస్తాడు.**
**- శ్రీరామకృష్ణ పరమహంస**

# పిల్లలకు ఎలా నేర్పించాలి?




– కొత్తపల్లి ఉమ,
ప్రాంత శిశువాటిక ప్రముఖ్, తెలంగాణ


(గత సంచిక తరువాయి భాగం ...)

భావాల ఆట (Emotion Game)

- భావాలను సూచించే పదాలను (ఉదా: సంతోషం, కోపం, బాధ, భయం, ఆశ్చర్యం మొదలైనవి) చిన్న కార్డులపై రాయండి.
- కార్డులను కలిపి ప్రతి కుటుంబ సభ్యునికి ఐదు కార్డులు ఇవ్వండి.
- మాటలు ఉపయోగించకుండా – చేతి సంకేతాలు, ముఖ భావాలు ద్వారా ఆ భావాన్ని చూపించాలి.
- మళ్లీ కార్డులను కలిపి ఐదు చొప్పున పంచి ఆటను కొనసాగించండి.

☐ ఇలా చేయడం వల్ల పిల్లలు

☐ తమ భావాలను అంగీకరించడం

☐ ఇతరుల భావాలను గుర్తించడం

☐ వాటి గురించి నిజాయితీగా మాట్లాడడం.

☐ నేర్చుకుంటారు.

**అబద్ధాల రకాలను విశ్లేషించడం.**

**(Analyse Types of Dishonesty)**

☐ ఇది పెద్ద పిల్లలకు ఉపయోగపడుతుంది. అబద్ధానికి కూడా ఎన్నో రూపాలు ఉన్నాయని వారు అర్థం చేసుకుంటారు.

1. పరీక్షల్లో మోసం చేయడం
2. పన్నుల్లో మోసం చేయడం
3. ఖర్చుల వివరాల్లో తప్పు చెప్పడం
4. టెన్నిస్ ఆటలో బంతి అవుట్ అయ్యిందో లేదో తెలియకపోయినా “అవుట్” అనడం
5. అతిశయోక్తి చేయడం
6. నిజంగా బాగాలేకపోయినా “నువ్వు బాగున్నావు” అని పొగడటం
7. శిక్ష తప్పించుకోవడానికి పూర్తి నిజం చెప్పకపోవడం.
8. నిజాన్ని కొంచెం తిప్పి చెప్పడం.
9. తనను తాను కాపాడుకోవడానికి అబద్ధం చెప్పడం
10. మరొకరిని కాపాడటానికి అబద్ధం చెప్పడం

**నెల 2 – ధైర్యం (COURAGE)**

**ధైర్యం అంటే :**

☐ కష్టం అయినా, భయంగా ఉన్నా,

☐ ఇతరులు “భయపడేవాడు” అని ఎగతాళి చేసినా

☐ సరైన పని చేయడం.

☐ సాధారణ మార్గదర్శకాలు.

☐ పిల్లలు చేసిన చిన్న ప్రయత్నాన్నైనా ప్రశంసించండి.

☐ విజయం సాధించారా లేదా అనే దానికంటే, ప్రయత్నించిన ధైర్యాన్నే మెచ్చుకోండి.

☐ కొత్త ఆహారం రుచి చూడడం.

☐ కొత్త స్నేహితుడితో మాట్లాడడం.

☐ కష్టమైన మోడల్ తయారు చేయడం.

☐ కఠినమైన పుస్తకం చదవడానికి ప్రయత్నించడం.

☐ కొత్త కార్యక్రమంలో పాల్గొనడం.

☐ ఇవన్నీ ధైర్యానికి ఉదాహరణలే.

☐ నైతిక ధైర్యం అంటే

☐ తప్పు చేస్తున్న వారితో కలవకుండా ఉండటం,

☐ అబద్ధం చెప్పడం సులభమైనా నిజం చెప్పడం.

☐ మీ స్వంత ఉదాహరణల ద్వారా నేర్పండి.

☐ మీరు ఎదుర్కొన్న కష్టమైన పనుల గురించి చెప్పండి.

☐ మీకు ఇబ్బంది కలిగించిన పరిస్థితుల్లో మీరు ఎలా మాట్లాడారో చెప్పండి.

- ☐ తోటి ఒత్తిడికి "లేదు" అన్న సందర్భాలను పిల్లలతో పంచుకోండి.
- ☐ ధైర్యం ? గొంతెత్తి మాట్లాడటం
- ☐ ధైర్యం లేనిది ? సిగ్గు
- ☐ ధైర్యం అనేది వ్యక్తిత్వ లక్షణం, స్వభావం కాదు.
- ☐ సిగ్గు పిల్లలను బలవంతంగా గట్టిగా మాట్లాడమని చెప్పకండి.
- ☐ "నిశ్శబ్ద ధైర్యం" గురించి చెప్పండి.
- ☐ తప్పు విషయానికి శాంతంగా "లేదు" అని చెప్పగలగడం.
- ☐ ధైర్యం ఎలా ఏర్పడుతుందో పిల్లలకు అర్థమయ్యేలా చేయండి.
- ☐ విశ్వాసం అంటే.
- ☐ "ఏదో జరుగుతుంది" అని నమ్మడం కాదు,
- ☐ "నేను ఏదైనా చేయగలను" అని నమ్మడం.
- ☐ ప్రీ-స్కూల్ పిల్లల కోసం విధానాలు
- ☐ ప్రయత్నాన్ని ప్రశంసించండి.
- ☐ ధైర్యం విజయంలో కాదు - ప్రయత్నంలో ఉందని పిల్లలకు నేర్పండి.
- ☐ చిన్న పిల్లాడు సైకిల్ తొక్కడం నేర్చుకుంటున్నప్పుడు, చెప్పు కట్టుకుంటున్నప్పుడు, ప్రతి ప్రయత్నాన్ని మెచ్చుకోండి.
- ☐ మనలో చాలామందికి, చిన్ననాటి ధైర్య క్షణాలు, విఫలమైన తర్వాత వచ్చిన ప్రోత్సాహంతోనే వచ్చాయి.

  పిల్లలకు కళ్లలోకి చూసి మాట్లాడడం నేర్పండి.

  కళ్లలోకి చూసి మాట్లాడటం అంటే.

  "నిన్ను నమ్ముతున్నాను, నన్ను నమ్మవచ్చు" అని చెప్పినట్టే.

  ఇది ప్రశ్నలు అడగడానికి, సంభాషణలు మొదలుపెట్టడానికి ధైర్యం ఇస్తుంది. ★

**దేనిని హీనముగా చూడకు - శ్రీరామకృష్ణ పరమహంస**

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కిసాన్‌గల్లీ భైంసా :- శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో... హలో ఫ్రెండ్స్ బాగున్నారా..! అంటూ ఒకరినొకరు పలకరించుకుంటూ బాల్య జీవితంలోని పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ పూర్వ విద్యార్థులు అపూర్వ



కలయికగా ఏర్పడ్డారు. 22 ఏళ్ల క్రితం కలిసి విద్యాబుద్ధులు నేర్చుకున్న స్నేహితులు అంతా కలిసి ఆదివారం పట్టణంలోని తాము చదివిన శ్రీ సరస్వతీ శిశుమందిర్ కిసాన్‌గల్లీ పాఠశాలలో 2004-2005 పదవ తరగతి బ్యాచ్ తమ జ్ఞాపకాలను నెమరు వేసుకొని బాల్య జీవితంలోకి వెళ్లి ఆనాటి జ్ఞాపకాలను తలుచుకుంటూ సందడి చేశారు. తమ చిన్ననాటి జ్ఞాపకాలను మిత్రులతో కలిసి పంచుకున్నారు. నాటి బాల్యంలో పాఠశాల మైదానంలో గడిపిన క్షణాలను ఒక్కొక్కటిగా పూర్వ విద్యార్థులు తమ ఉపాధ్యాయుల వద్ద పంచుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయులకి ఘనంగా సన్మానం గావించి, సహ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ★



**బాదేపల్లి:-** శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ బాదేపల్లికి చెందిన విద్యార్థి మండ్ల సుదర్శన్ దేశ సేవకై అగ్నివీర్ కు ఎంపిక అయిన సందర్భంగా పాఠశాల తరఫున సత్కరించి అభినందనలు తెలియజేశారు. ★

# ఉన్నత జీవితానికి మార్గదర్శి 'పంచ పరివర్తన్'




**రచన**
**శ్రీ గోపాల్ మహేశ్వరి**
**అనువాదం: డా॥మోపిదేవి విజయగోపాల్**

**పుస్తక పరిచయం :** అద్దేపల్లి నరసింహారావు

**పంచ పరివర్తన్ ప్రతులకు:**
విద్యాభారతి దక్షిణమధ్య క్షేత్ర సమితి
శ్రీశారదాధామము, బండ్లగూడ జాగీర్, గండిపేట మండలం
హైదరాబాద్-500086, ఫోన్ నెం.7013236086
వెల రూ॥30/-

వర్తమాన ప్రపంచం సంక్షోభంలో ఉంది. ఈ సంక్షోభ సమయంలో మనిషి స్వార్థం చివరికి మానవ మనుగడకే మరణశాసనం లిఖిస్తోంది. ఎందుకిలా జరుగుతోంది, ఈ పరిస్థితిని మనం మార్చలేమా, మన జీవితాలను, సమాజాన్ని, ప్రపంచాన్ని శాంతియుతంగా తీర్చిదిద్దలేమా?? ఇలాంటి సంక్లిష్టమైన ప్రశ్నలకు సమాధానాల కూర్పు... అయిదు మార్పులను వివరించే 'పంచ పరివర్తన్' పుస్తకం. కేవలం 126 పేజీల ఈ చిన్న పుస్తకం మనిషికి కర్తవ్య బోధ చేస్తుంది, ఆలోచింపజేస్తుంది, మార్పును ఆహ్వానించే విధంగా ప్రేరణ కలిగిస్తుంది.




ఈ పుస్తకానికి రాసిన పీఠికలో రచయిత శ్రీ గోపాల్ మహేశ్వరి "పంచ పరివర్తనల సూత్రాలను ఒక్క మాటలో చెప్పాలంటే ఆధునిక యుగంలో నాగరిక కర్తవ్యాలని చెప్పవచ్చు" అని పేర్కొన్నారు. విద్యాభారతి అఖిల భారతీయ సంఘటనా మంత్రి శ్రీ గోవింద చంద్ర జీ మహంత, సహ సంఘటనా మంత్రి శ్రీ శ్రీరామ్‌జీ ఆరావ్ కర్ ఈ పుస్తకాన్ని రచించాల్సిందిగా ఆదేశించి ప్రేరణగా నిలిచారు అని రచయిత వెల్లడించారు. "మనందరి పవిత్రమైన కర్తవ్యమేమంటే మనం మన ఇంటిలో, గ్రామంలో, సమాజంలో, దేశంలో మంచి వాతావరణం నిర్మించడంలో భాగస్వాములు కావాలని మిమ్మల్ని అందరినీ ఆహ్వానిస్తున్నాను" అని ముందు మాటలో విద్యాభారతి సంఘటనా మంత్రి శ్రీ గోవింద చంద్ర మహంత్ మన బాధ్యతను గుర్తుచేశారు. 1. స్వబోధ 2. కుటుంబ ప్రబోధన్ 3. సామాజిక సమరసత 4. పౌర విధులు 5. పర్యావరణ పరిరక్షణ - ఇవే పంచ పరివర్తనలు!



పదిహేనేళ్ళ పాప సంస్కృతి ఆమె నాన్నగారిని అడిగిన ప్రశ్నతో, దానికి జవాబులు అన్వేషించడంతో పుస్తకం మొదలు అవుతుంది. కొన్ని పాత్రలు, వాటి మధ్య సంభాషణల ద్వారా పుస్తకం ముందుకు సాగుతుంది. స్వదేశీ భావముతో మొదలు పెట్టి పంచ పరివర్తన్ గీత్‌తో ముగుస్తుంది పుస్తకం. చర్చల నుండి ప్రారంభమై దైనందిన జీవితంలో పాటించాల్సిన నియమాలను నిర్దేశించే వరకూ .... ప్రతి వాక్యంలో పాఠకుడికి మార్గదర్శకత్వం ఉంది. 'మనమే దేశం, మన దే దేశం' (నాగరిక కర్తవ్యాలు) విభాగంలో వివరించిన మహనీయుల ఉదాహరణలు ఈ పుస్తకానికే హైలైట్. 'పర్యావరణ శుద్ధి' విభాగంలో చేసిన 25 సూచనలను మనం ఒక చిన్న పాకెట్‌బుక్‌లో రాసుకొని జేబులో పెట్టుకోవాలి. పాఠశాలలలో, మన ఇంటిలో గోడకు సూచనా పత్రాన్ని వేలాడదీయాలి. ప్రతి ఇంటా 'పంచ పరివర్తన్ పుస్తకం ఉండాలి. ఆ ప్రేరణతో జీవితాన్ని సాగిస్తే... మనం ఈ ప్రపంచాన్ని మార్చవచ్చు. ఈ మార్పు సంక్షోభాల నుంచి బయటపడే దిశలో ఒక గొప్ప ముందడుగు అవుతుంది. ★

పంచపరివర్తన్
రచన:శ్రీ గోపాల్ మహేశ్వరి
అనువాదం:డా॥మోపిదేవి విజయగోపాల్
ప్రముఖ మానసిక వైద్యులు

# ఆచార్య చాణక్యుని అస్తేయం

ఆచార్య చాణక్యుడు ఇప్పుడు ప్రధానామాత్యుడు. ఆయన కుటీరంలో – కంబళ్ళు పెద్ద గుట్టలుగా పెట్టి ఉన్నాయి. వాటిని సమ్రాట్ చంద్రగుప్తుడు పంపాడు. వాటిని పేదలకు పంచిపెట్టాలి. కంబళ్ళు అన్నీ ఆచార్య చాణక్యుని ఇంటిలో ఉంచారని దొంగలకు తెలిసిపోయింది. వారు తమలో తాము కూడబలుక్కున్నారు. – కంబళ్ళను దొంగిలిద్దామనుకున్నారు.



ఆచార్య చాణక్యుడు

ఒకనాటి రాత్రి వారు చాణక్యుని కుటీరంలో ప్రవేశించారు. చూస్తే ఏముంది? – అచార్య చాణక్యుడు, ఆయన తల్లి నేలపై ఒక చాప మీద పాత దుప్పట్లు కప్పుకుని –నిద్రిస్తున్నారు. ఆ కంబళ్ళకు కూడా మధ్యమధ్య చిరుగులు పట్టి ఉన్నాయి. – ఇందువల్ల కాబోలు వారిరువురు చలికి ముడుచుకుని పడుకున్నారు. ఇది చూచిన దొంగలకు విభ్రాంతి కలిగింది. వారు ఒకరి మొఖం మరొకరు చూసుకోసాగారు. – తామిప్పుడు ఏం చేయాలి వారికి అర్థంకాలేదు. చివరికి ఒక దొంగ ఇంకోదొంగతో అన్నాడు, 'కంబళ్ళు పెద్ద రాశిగా ఇక్కడ వున్నాయి. అయినా వీరు చిరిగిన కంబళ్ళు కప్పుకుని నిద్రిస్తున్నారు. ఎందుచేత అని అడిగి తెలుసుకుందాం? వీరిని – మేల్కొల్పుదాం' రెండవ దొంగ, 'సరే,' అన్నాడు. ఆ దొంగలు ఆచార్య చాణుక్యని నిద్రలేపారు, అడిగారు 'ఆచార్యా, క్షమించండి. మేము ఈ కంబళ్ళు దొంగిలించటానికి వచ్చాం. క్రొత్తకంబళ్ళు ఇన్ని కుప్పగా వుండే మీరు ఇలా చలికి – కొంగర్లు పోతూవున్నారేమి? ఇందులోని పరమార్థం ఏమిటి?"

చాణుక్యుడు మందస్మిత వదనంతో సమాధానం చెప్పాడు, ' ఈ కంబళ్ళు పేదలకోసం. అవిలేని వాళ్ళకోసం. వీనిపై వారికే అధికారం వుంది. వీనిని నేను కప్పుకుంటే మీ మాదిరిగానే దొంగ అని పిలిపించుకోవలసి వస్తుంది' ఈ మాట వినేసరికి దొంగల మనస్సు మారిపోయింది. పశ్చాతాపం అనే అగ్నిలో వారు జ్వలించారు. నిల్చుని విలపించసాగారు. చాణక్యుడు దొంగలను సముదాయించాడు. ఈ దొంగలు క్షమాభిక్ష వేడుకున్నారు. ఇకముందు దొంగతనం చేయమని ప్రతిజ్ఞ చేశారు. ఇక మరల వారు ఎన్నడూ దొంగతనం చేయలేదు.

సర్వోన్నత పదవిలో వున్న పాలక వర్గంలో ఇలాంటి ఆదర్శమయ జీవనం వుండాలి. అప్పుడు అది గంగాజలం వలె ప్రజల మనస్సులను పునీతం చేస్తుంది. ★



**వి.వి.రెడ్డినగర్ :–** శ్రీ సరస్వతీ విద్యామందిర్, వి.వి.రెడ్డినగర్, వై.యస్.ఆర్.కడప జిల్లాలో యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# సి.బి.ఎస్.ఈ.ఆచార్య ప్రశిక్షణ వర్గ

## విద్యా భారతి, దక్షిణ మధ్య క్షేత్ర సమితి

– సి. రాజారెడ్డి
సహసంయోజక్, పూర్వ విద్యార్థి పరిషత్, దక్షిణ మధ్య క్షేత్రం.

**ఆ**చరతి, ఆచారయతి చ, ఇతి ఆచార్యః – తాను ఆచరిస్తూ ఇతరులకు మార్గదర్శకంగా ఉంటూ వారు కూడా ఆచరించే విధంగా వ్యవహరించే వారినే ఆచార్యులు అంటారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠం సంచాలితంగా నిర్వహించబడుతున్న శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలలో ఉపాధ్యాయులను ఆచార్యులు అని సంబోధించడం జరుగుతుందని మనందరికీ విధితమే.



**'ఉపాధ్యాయాన్ దశాచార్యః'** ! పదిమంది ఉపాధ్యాయుల కంటే ఒక ఆచార్యుడు అధిక పూజనీయుడు అని మనస్మృతి చెబుతున్న విషయానికి శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఆచార్యులు గొప్ప తార్కానంగా నిలుస్తారు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

విద్యార్థి సర్వాంగీన వికాసం కోసం అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిలోకి నూతనంగా వచ్చిన వారికి ఈ విషయాలన్నీ బోధించడం కొరకు 21 రోజుల ఆచార్య ప్రశిక్షణ వర్గ నిర్వహించడం జరుగుతుంది.

అందులో భాగంగా మొట్టమొదటిసారి విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ లో గల సీబీఎస్ఈ పాఠశాలల ఆచార్యులకు, శ్రీ శారదాధామ ప్రాంగణంలో, శ్రీ సరస్వతీ విద్యాపీఠంలో ఆచార్య ప్రశిక్షణ వర్గ నిర్వహించడం జరిగింది.

ఈ ఆచార్య ప్రశిక్షణ వర్గలో రెండు రాష్ట్రాలలో గల ఏడు సీబీఎస్ఈ పాఠశాలల నుండి 165 సంఖ్యలో ఆచార్యులు సిక్షార్థులుగా, శారీరక మానసిక, నైతిక ఆధ్యాత్మిక విషయాలలో శిక్షణను పొందడం జరిగింది.

ముఖ్యంగా పంచకోశవికాస శిక్షణా విధానాలు, పంచపదీయ బోధన పద్ధతులలో శిక్షణివ్వడం ప్రధానంగా జరిగింది.

పది రోజులు సాగిన ఈ ఆచార్య ప్రశిక్షణా వర్గలో ప్రతిరోజు ఐదు కాలాంశాలు, మొత్తంగా 120 గంటలు వివిధ అంశాలపై ఆచార్యులకు శిక్షణను ఇవ్వడం జరిగింది.

**జూన్ 1వ తేదీన**

శ్రీ టీవీ నాగేంద్ర ప్రసాద్ గారు, మాజీ భారత రాయబారి ముఖ్యఅతిథిగా విచ్చేయగా, విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు శ్రీ చామర్తి ఉమామహేశ్వరరావు గారు మరియు శ్రీ లింగం సుధాకర్ రెడ్డి గారు విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి, గారలు ఉద్ఘాటన కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో తొలి సీబీఎస్సీ ఆచార్య ప్రశిక్షణ వర్గని ప్రారంభించారు.

ఈ సందర్భంగా శ్రీ సుధాకర్ రెడ్డి గారు సంవేదనాశీల క్షేత్రాల గురించి ఉద్గాటించగా, శ్రీ చామర్తి ఉమామహేశ్వర రావు గారు విద్యాభారతి లక్ష్యం గురించి విపులీకరించడం జరిగింది. ఉద్ఘాటనలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శులు శ్రీ అయాచితుల లక్ష్మణరావు గారు భారతీయ శిక్షణా పద్ధతుల గురించి వివరించారు.

ప్రతీ ఉదయం 6 గంటలకు యోగాతో ప్రారంభమయ్యే శిక్షణ, రాత్రి భోజనానంతరం 9:30

గంటలకు ప్రార్థనతో ముగిసేది.



ఈ 10 రోజుల శిక్షణా వర్గలో పాల్గొన్న విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఉపాధ్యక్షులు శ్రీ దూసి రామకృష్ణ గారు జ్ఞానార్జన మరియు పంచపదీయ బోధనా పద్ధతుల గురించి శిక్షణను ఇవ్వడం జరిగింది.

దక్షిణ మధ్య క్షేత్ర ప్రశిక్షణ ప్రముఖ్ శ్రీ రావుల సూర్యనారాయణ గారు కాన్సెప్ఛ్యువల్ టీచింగ్ గురించి చెప్పగా ప్రాంత సంఘటన మంత్రి శ్రీ పతకమూరి శ్రీనివాసరావు గారు మన సంస్కృతి సాంప్రదాయాల గురించిన సందేశం ఇచ్చారు. అదేవిధంగా విద్యాపీఠం అధ్యక్షులు శ్రీ తక్కలపల్లి తిరుపతి రావు గారు శ్రీ సరస్వతీ విద్యాపీఠం ఆవిర్భావం గురించి పరిచయం చేసారు.

ఆచార్య ప్రశిక్షణ వర్గ ఆద్యంతం ఎంతో ఏకాగ్రతతో, ఎన్నో విషయాలను నేర్చుకోవడమే కాక నేర్పించడం ఎలాగో నేర్చుకునేందుకు ఎంతో జిజ్ఞాసను ఆచార్యులు కనపరచడం విశేషం.

ఒకనాటి సంధ్యా ప్రార్థనలో శ్రీ ఎ.ల్వీ సుబ్రమణ్యం గారు ఆచార్యత్వం గురించి, ఆచార్యత్వం యొక్క పవిత్రతశక్తి మరియు అంకితభావం గురించి గొప్ప అనుసరణీయ సందేశం ఇవ్వగా, శ్రీ అన్నదానం వెంకటసుబ్రహ్మణ్యం గారు విద్యా భారతి ప్రార్థన యొక్క ఆంతర్యాన్ని వివరిస్తూ అదియే విద్యాభారతి లక్ష్యంగా సూచించారు.

ఈ ఆచార్య ప్రశిక్షణ వర్గ ఒకనాటి వందన కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ దక్షిణ మధ్య క్షేత్ర, క్షేత్ర సంఘ ప్రచారకులు శ్రీ శ్రీ రామ్ భరత్ గారు పాల్గొని హిందుత్వం మరియు జాతీయ భావనను ఉద్దేశించి శిక్షార్థులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

విద్యాభారతి అఖిలభారతి శిక్షాసంస్థాన్ ప్రధాన కార్యదర్శి, శ్రీ దేశరాజ్ శర్మ గారు నైతిక ఆధ్యాత్మిక విద్య గురించి ప్రబోధించగా, ప్రొఫెసర్ సుధాకర్ గారు 21వ శతాబ్దపు పాఠశాలలు ఎలా ఉండాలో దిశా నిర్దేశం చేశారు.

ఒకనాటి వందన కార్యక్రమంలో పాల్గొన్న శ్రీ జేడీ లక్ష్మీనారాయణ గారు ఉపాధ్యాయ వృత్తి ఉపాధి కోసం కాదని జాతి నిర్మాణం కోసం అంకితమయ్యే మహోన్నత బాధ్యత అని, అటువంటి బాధ్యతలో ఉన్న మీరందరూ కూడా అదృష్టవంతులని సగౌరవంగా సందేశించారు.

ఇరు రాష్ట్రాల నుంచి వచ్చిన శిక్షార్థులైన ఆచార్యులు ఇక్కడి ఏర్పాట్లు, వ్యవస్థ ఎంతో బాగున్నాయని, ఇంటిని కుటుంబాన్ని విడిచి ఇక్కడ ఉంటున్నామని ఆలోచనే రాకుండా ప్రబంధకులు నిర్వాహకులు చూపిన ప్రేమ మరిచిపోలేనిదని ఆనందం వ్యక్త పరచడం సంతోషదాయకం.



ఈ పది రోజుల ప్రశిక్షణ వర్గలో, ప్రముఖ శాస్త్రవేత్త శ్రీ రాఘవేంద్ర గౌడ్ గారు, మరొక ప్రముఖ

శాస్త్రవేత్త శ్రీ జయతీర్థరావుగారు, శ్రీమతి శ్వేతా సావిత్రి ప్రతాప్ గారు, రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్ సిబిఎన్ వెంకటరమణ రావు గారు, సాఫ్ట్ స్కిల్స్ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్ (ICFAI), శ్రీమతి అనిత బాలరాజు గారు,

పూర్వ విద్యార్థి పరిషత్, దక్షిణ మధ్య క్షేత్ర, సహా సంయోజక్ శ్రీ రాజారెడ్డి గారు తదితర విశిష్ట వ్యక్తులు అతిథులుగా పాల్గొని శిక్షార్థులకు దిశానిర్దేశనం చేశారు.

వచ్చే సంవత్సరం కూడా ఇలాగే ఆచార్య ప్రశిక్షణ వర్గ నిర్వహించి శారీరక మానసిక ఆధ్యాత్మిక విషయపరిజ్ఞానాన్ని మాకు అందించాలని శిక్షార్థులైన సీబీఎస్ఈ ఆచార్యులు చివరిరోజు కోరడం ఈ ప్రశిక్షణ వర్గలోని విశేషం.

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణుఃలి లిగురుర్దేవో మహేశ్వరః ।**
**లిగురుః సాక్షాత్ పరబ్రహ్మాలి లితస్మై శ్రీగురవే నమః ॥**

। శ్రీ గురుభ్యోనమః । ★



**కేశవనగర్:–** కేశవనగర్ పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ★



**కెడిఆర్ నగర్ :–** కె.డి.ఆర్.నగర్–వనపర్తి పాఠశాలలో ఘనంగా యోగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ★




**ఎడిన్‌బర్:–** శస్త్రచికిత్స పితామహుడిగా విస్తృతంగా పరిగణించబడే మహర్షి సుశ్రుతుని 90 కిలోల కాంస్య విగ్రహాన్ని యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఎడిన్‌బర్గ్ రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్‌లో ఆవిష్కరించారు. 1505లో స్థాపించబడిన ఈ సంస్థ, ప్రపంచంలోని అత్యంత పురాతన మరియు గౌరవనీయమైన శస్త్రచికిత్స కళాశాలలలో ఒకటి. ఈ విగ్రహాన్ని చెరువు ఫ్యామిలీ ఫౌండేషన్ విరాళంగా ఇవ్వగా, యూకేకు చెందిన సర్జన్ ప్రొఫెసర్ చంద్ర చెరువు కృషితో దీనిని ఆవిష్కరించారు. తమిళనాడులోని తిరువణ్ణామలైకి చెందిన ఒక శిల్పి రూపొందించిన ఈ విగ్రహం, వైద్య రంగానికి సుశ్రుతుడు చేసిన అపారమైన సేవలకు గౌరవ సూచకంగా నిలుస్తుంది. సుమారు 2,600 సంవత్సరాల క్రితం జీవించిన సుశ్రుతుడు, 300కు పైగా శస్త్రచికిత్సలు చేయడం, 124 శస్త్రచికిత్స పరికరాలను అభివృద్ధి చేయడం మరియు సుశ్రుత సంహితను రచించడం వంటి ఘనతలను పొందారు. ప్రొఫెసర్ చెరువు సుశ్రుతునిపై ఒక పుస్తకాన్ని కూడా విడుదల చేసి, రెండు వార్షిక శస్త్రచికిత్స స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. ★

**మంచి మాట**

**నిన్ను ఇష్టపడే వాళ్లను వదులుకోవద్దు.**
**నీ అవసరం ఉన్నవాళ్లను తప్పించుకొని తిరగవద్దు.**
**నిన్ను నమ్మిన వాళ్లను మోసం చేయవద్దు.**
**నిన్ను గుర్తుంచుకునే వాళ్లను మరిచిపోవద్దు..**

# పంచ పరివర్తన్ కార్యక్రమము-ఆంధ్రప్రదేశ్

విద్యా భారతి ఆధ్వర్యంలో శ్రీ హరిహర ఎద్యుకేషనల్ సొసైటీ నిర్వహిస్తున్న జి.వి.ఆర్.ఆర్. జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్॥ AB రవి కుమార్ అధ్యక్షతన విద్యార్థులను ఉద్దేశించి పంచ పరివర్తన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సామాజిక సమరసత సభ్యులు శ్రీ కోడూరు సత్యం గారు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక జీవనంలో కలిసిమెలిసి జీవించాలని, తల్లిదండ్రులను గౌరవించాలని, పెద్దలపట్ల గౌరవభావంతో మెలగాలని తెలియజేయడం జరిగింది.



విద్యార్థులలో సామాజిక సమరసత భేదాభిప్రాయాలు లేకుండా అందరం కలిసి మెలిసి చదువుకోవాలని, పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడాలని పుట్టినరోజులు కానుకగా ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని తద్వారా పర్యావరణాన్ని సంరక్షించే బాధ్యత ప్రతి విద్యార్థి తీసుకోవాలని తెలియజేశారు. కుటుంబంతో కలిసిమెలిసి భోజనం చేయడం, కలిసి మెలిసి ఆటలాడుకోవడం, తాతయ్య అమ్మమ్మలతో కలిసి ఉండడం, వారం వారం దేవాలయాలకు వెళ్ళడం, భజనకి వెళ్ళడం చిన్నతనం నుండే నేర్చుకోవాలని మన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలని స్వదేశీ వస్తువులే వాడాలని స్వభాష, స్వభూష, మొదలైనవి ధరించాలని తెలియజేశారు. అదే విధంగా సమాజంలో ప్రతి ఒక్కరు పౌర విధులను పాటించాలని తమతమ కర్తవ్యాలను తెలుసుకొని సమాజంలో మెలగాలని ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అందుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనహిత వాత్సల్య ఆర్గనైజేషన్ సెక్రటరీ శ్రీ జీవీ సాంబశివరావు గారు, జాయింట్ సెక్రెటరీ శ్రీ దుర్గా ప్రసాద్ గారు మరియు కళాశాల, భారతీయ విద్యా వికాస్ హైస్కూల్ టీచింగ్ స్టాఫ్ పాల్గొనడం జరిగింది. ★



## బాల సంస్కార కేంద్రాలలో యోగా దివస్



సంగారెడ్డి



అరుంధతివాడ



లెనిన్‌నగర్

వార్తలు

# శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి
## ఉత్తమ విద్యార్థుల అభినందన సభ

శ్రీ సరస్వతీ విద్యామందిర్ హై స్కూల్ కామారెడ్డి ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులైన ఐ.ఐ.టి. ర్యాంకర్స్ కు, భారత ఆర్మీ, నావీ లో పనిచేస్తున్న పూర్వ విద్యార్థుల తల్లిదండ్రులకు, ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు ఇతర పోటీ పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి సన్మానం చేయడం జరిగింది.

ఇందులో శ్రీ సరస్వతీ విద్యమందిర్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు గణేష్ మరియు హర్విందర్ సింగ్ భారత ఆర్మీలో అజయ్ భారత నేవీలో సేవలు అందిస్తున్నారు. హిమవంతుని డిగ్రీ ఫైనల్ ఇయర్ లో 9.7 CGPA సాధించింది. అలాగే శేషాద్రి JEE అడ్వాన్స్ లో 636 ఆల్ ఇండియా లెవెల్ ర్యాంకు సాధించాడు. ఆలాగే గత సంవత్సరం నిర్వహించిన ఒలంపియాడ్ పరీక్షలలో 2వ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ అభినందన సభకు



ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. డా॥ చామర్తి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఈనాడు ఉత్తమ విద్యార్థులుగా అభినందనలు అందుకున్న మీరు మీ జీవితంలో ఇంకా ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రుల, గురువుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. మీ తరువాత తరం విద్యార్థులకు ప్రేరణగా నిలిచేలా ఉండాలని, విద్యార్థి దశ నుండే మనకంటూ ఒక లక్ష్యం ఏర్పరుచుకొని దానికి తగ్గట్టుగా ప్రయత్నం చెయ్యాలని, తద్వారా ఆ లక్ష్యం చేరుకోవచ్చుని వారు విద్యార్థులకు సూచించారు.

ఈ అభినందన సభలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం, తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి శ్రీ పతకమూరి శ్రీనివాసరావు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మరియు పాఠశాల ప్రబంధకారిణి అధ్యక్షులు డాక్టర్ శ్యాంసుందర్ రావు, శ్రీ సరస్వతీ విద్యాపీఠం కామారెడ్డి జిల్లా కార్యదర్శి శ్రీ గీరెడ్డి రాజారెడ్డి, ప్రబంధకారిణి సభ్యులు సామల గంగారెడ్డి, శ్రీ రణజీత్ మోహన్, శ్రీ ప్రతాపగౌడ్, విద్వత్ సమితి సభ్యులు శ్రీ అశోక్ రావు, శ్రీ ఎస్. ఎన్. చారి, శ్రీ నారగౌడ్, ఇందూర్ విభాగ్ శైక్షణిక ప్రముఖ్ పక్కి శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపల్ శ్రీ నగేశ్, ఆచార్య బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ★

## దేశభక్తిని పెంపొందిస్తున్న గురుకులాలు.
## శ్రీ సరస్వతీ విద్యాపీఠం బాలికల పాఠశాల ప్రారంభం



**కేశవపురం జమ్మికుంట:–** దేశభక్తిని పెంపొందించడంలో విద్యాపీఠంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరాలు, ఆవాస గురుకులాలు నియమబద్ధంగా పనిచేస్తున్నాయని దక్షిణ మధ్య క్షేత్ర సంఘటన మంత్రి లింగం సుధాకర్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని విద్యారణ్య ఆవాస విద్యాలయం నూతన బాలికల వసతి గృహాన్ని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చామర్తి ఉమామహేశ్వరరావు, సుధాకర్ రెడ్డి, ప్రారంభించారు. 1983 వ సంవత్సరంలో అతి తక్కువ మంది విద్యార్థులతో ప్రారంభమైన ఆవాసం దినదినాభివృద్ధి చెంది నేడు అత్యధిక మంది విద్యార్థులతో కొనసాగుతుందని వారు పేర్కొన్నారు.

ప్రస్తుతం బాలికల సంఖ్య 150కి చేరుకోవడంతో అదనంగా మరొక బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు వారికి ప్రత్యేక భోజనశాల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బాలికల వసతి గృహాన్ని అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేయడంతో పాటు పూర్తి నిబద్ధతతో కూడిన కట్టుదిట్టమైన చర్యలను తీసుకోవడం జరుగుతుందని వారు వెల్లడించారు. గురుకులాలో చదువుకున్న విద్యార్థినీ విద్యార్థులు దేశ భవిష్యత్తుకు ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే తమ యొక్క విద్యాసంస్థల లక్ష్యమని లింగం సుధాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యాపీఠం ప్రాంత సంఘటన మంత్రి పతకమూరి శ్రీనివాసరావు, రాజమౌళి, జిల్లా కార్యదర్శి చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సమితి అధ్యక్షులు ముక్క జితేందర్ గుప్తా తో పాటు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. ★

## శ్రద్ధాంజలి



**కార్వాన్ :–** శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల కార్వాన్ ప్రబంధకారిణి సభ్యురాలు శ్రీమతి ఏ. భారతి తేది:16.06.2026న స్వర్గస్తులయ్యారు. ఆ పరమాత్మ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చి, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం మరియు మనోబలాన్ని ప్రసాదించాలని కార్వాన్ పాఠశాల మరియు శ్రీసరస్వతీ విద్యాపీఠం శ్రద్ధాంజలి ఘటించింది. ★



**కిసాన్‌గల్లి :–** శ్రీ సరస్వతీ శిశు మందిర్ కిసాన్‌గల్లి పాఠశాల కార్యాలయ ప్రముఖ్ శ్రీ కోత్తావార్ గంగాధర్ సుమారు 32 సంవత్సరాలుగా సరస్వతీ విద్యాపీఠములో పనిచేస్తున్నారు. వీరు తేది:08.06.2026న ఉదయం 11 గంటలకు గుండెపోటుతో మరణించారు. వారి ఆత్మకు శాంతి కలుగాలని శ్రీసరస్వతీ విద్యాపీఠం శ్రద్ధాంజలి ఘటించింది. ★



**అశోక్‌సింఘాల్ :–**శ్రీ కైరంకొండ తిరుమలయ్య తేది:26.05.2026న ఉదయం స్వర్గస్తులైనారు. వీరు సి.అశోక్ సింఘాల్ శిశుమందిర్ పాఠశాల సమితి సభ్యులుగా సేవలందించారు. ఆ పరమాత్మ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చి, వారి కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం మరియు మనోబలాన్ని ప్రసాదించాలని సి.అశోక్ సింఘాల్ శిశుమందిర్ పాఠశాల శ్రద్ధాంజలి ఘటించింది. ★




## ఐఐటీల్లో మెరిసిన సరస్వతీ విద్యా మందిర్ విద్యార్థులు

భీంగల్ :- శ్రీ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిష్టాత్మక ఐఐటీల్లో సీట్లు సాధించారు. భీంగల్ కు చెందిన బంక వెంకట హరిణి మరియు మెండోరా గ్రామానికి చెందిన పోతనోళ్ల రోహితను పాఠశాల ప్రధాన కార్యదర్శి జి. నర్సయ్య, సంయుక్త కార్యదర్శి పి. మనోహర్, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు జి. అరవింద్ కుమార్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి. నర్స్మారెడ్డి విద్యార్థులను అభినందించారు.





శ్రీ శారదాధామము ప్రాంగణములోని శ్రీ సరస్వతీ విద్యాపీఠము ప్రాంత కార్యాలయము అధికారికంగా ప్రారంభించబడింది. సంఘ జ్యేష్ట ప్రచారకులు శ్రీ కే.వి.సత్యనారాయణ మార్గదర్శనం చేస్తూ... కేంద్ర కార్యాలయము అన్ని పాఠశాలలకు మూల బిందువని పేర్కొన్నారు. శ్రీ సరస్వతీ విద్యాపీఠము ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ పతకమూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ....కార్యాలయము అందరికీ జవాబుదారితనమని పేర్కొన్నారు. ప్రాంత కార్యాలయ పర్యవేక్షకులు శ్రీ పూజారి గోపాలకృష్ణ మాట్లాడుతూ. 25.06.2026 నుండి శ్రీ శారదాధామము నుండి పూర్తిగా కార్యాలయము విధులు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు.  మొదటి సూచనా పత్రము అనుకున్న ముహూర్తంలో మొదటి సంతకము ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వెంకట లక్ష్మీ గారు పూర్తి చేసి సంబంధిత విభాగ్ కు పంపించారు.

RNI No. : 32283
SPHOORTHY (MONTHLY)
Volume : 50 Issue : 07
July - 2026

Postal Reg. No. : D/RNP/HCD-1204/2024-26
Published on 25th of Every Month
Posted on 29th & 30th Every Month
Posting at BPC-IV Partika Channel, Nampally, Hyderabad-01



శిక్షణకేంద్రం:-శిక్షణకేంద్రం-శ్రీశారదాధామం కేంద్రంగా నిర్వహించిన "వర్షారంభ సమావేశాల" సందర్భంగా "బ్రహ్మ విద్యా కుటీర్" వారు తెలుగు రాష్ట్రాల్లోని శ్రీ సరస్వతీ శిశు మందిరాల్లో ఉత్తమ బోధన, ఉత్తమ సేవందిస్తున్న ఆచార్యులను ఘనంగా సన్మానించారు.





శిక్షణకేంద్రం-శ్రీశారదాధామం:- శిక్షణకేంద్రం, శ్రీశారదాధామము కేంద్రంగా ప్రాంత వర్షారంభ సమావేశాల సందర్భంగా ప్రాంతంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు, ఆయా పాఠశాలల ప్రధానాచార్యులకు విద్యాపీఠం పక్షాన సన్మాన కార్యక్రమం జరిగింది.  ఈ కార్యక్రమంలో విద్యాభారతి దక్షిణ మధ్య క్షేత్ర అధ్యక్షులు చామర్తి ఉమామహేశ్వరరావు గారు, దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర రెడ్డి గారు, దక్షిణ మధ్య క్షేత్రం కార్యదర్శి అయాచితుల లక్ష్మణ రావు గారు, విద్యాపీఠం ప్రాంత అధ్యక్షులు ఆచార్య తక్కళ్లపల్లి తిరుపతి రావు గారు, ప్రాంత సంఘటనా కార్యదర్శి పతకమూరి శ్రీనివాసరావు గారు, ప్రాంత కార్యదర్శి శ్రీమతి అనఘా వేంకట లక్ష్మీ గారు పాల్గొన్నారు.